ORSON
11 రకాల కలర్ టెలివిజన్లు గల ఏకైక కంపెనీ
విజయవాడ పట్టణానికి
ఏకైక అధీకృత డీలర్లు
ప్రియదర్శిని
7, లారండల్ కాంప్లెక్స్
గవర్నర్ పేట
విజయవాడ-520002
ఫోన్ 77549

ANDHRA PATRIKA
Regd H/AJ NO 49
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

కోట్లాది ప్రజలు కోరి కొనే త్రివేణి
సుగంధ పన్నీరు పొడి
ఇప్పుడు
50 గ్రాముల
ఎయిర్‌టైట్
డబ్బా లో

32957

తుఫానువల్ల గుంటూరు జిల్లాకు భారీ నష్టం: కేంద్ర బృందం అంచనా

గుంటూరు, డిసెంబర్ 19 : గత రెండు నెలల్లో మూడుసార్లుగా వచ్చిన తుఫాన్‌కు గుంటూరు జిల్లాలో పెద్దఎత్తున ఆస్తినష్టం సంభవించినట్టు శనివారంనాడు తాముజరిపిన పర్యటనలో వెల్లడయిందని కేంద్ర పరిశీలక బృందం నేటి సాయంత్రం విలేఖర్లతో అన్నారు.

తుఫాన్ వల్ల జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర పరిశీలక బృందం పలుప్రాంతాలలో పర్యటించి నేటి సాయంత్రం తిరిగి ఢిల్లీకి వెళ్ళింది.

కేంద్ర వ్యయ విభాగం జాయింట్ డైరెక్టర్ మాథ్యూస్, కేంద్ర ఆయిల్ సీడ్స్ డైరెక్టర్ సక్సేనా, ఫైనాన్స్ డిప్యూటీ డైరెక్టర్ సిన్హా ఈ బృందంలో వున్నారు.

వారి వెంట జిల్లాకలెక్టర్ శ్రీఅన్నత్ హుస్సేన్, జాయింట్‌కలెక్టర్ శ్రీఆర్.ఎం. గోనెల, జిల్లావరిపర్ వైస్చాన్స్ డా.రాయపాటి శ్రీనివాస్, జిల్లా అభివృద్ధి అధికారి అనిరోష్ మిశ్రా, తెనాలి సబ్ కలెక్టర్ శ్రీతోషి,గుంటూరు ఆర్.డి.ఓ.శ్రీప్రేమచంద్ తదితరులు వున్నారు.

వారు తెనాలి డివిజన్‌లోని రేపల్లె, వేమూరు, తెనాలి, పెదకూరపాడు తాలూకాలలోని పంటపొలాలను పరిశీలించారు. తెనాలి-పెదకూరపాడు రోడ్లను, తెనాలి-పెదకూరపాడు రోడ్‌ను పరిశీలించి దుగ్గిరాల, తెనాలిలో ధ్వంసమైన అరటి, పసుపుతోటలను పరిశీలించారు.

ఆ తర్వాత తుమ్మెళ్ళ, యాజలి, ఎంతూరు, కర్లపాలెంగ్రామాలలో తడిసిన ధాన్యం, గడ్డివాములను పరిశీలించారు.

సింధిరాజుతోట వద్ద గండ్లు పడిన కాలువగట్లను పరిశీలించారు.

దాసుల్లో ధ్వంసమైన కూరగాయం పంటలను, వరగాని, ప్రత్తిపాడు,అప్పాపురంలో కొమ్మమూరు కెనాల్‌కుగండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించారు.

జిల్లాకృష్ణమాదివద్ద గండిపడిన తుంగభద్ర ప్రధానాన్ని పరిశీలించారు.

2795 లక్షల నష్టం : కేంద్ర బృందానికి కలెక్టర్ వినతిపత్రం

గుంటూరు జిల్లాలో తుఫాన్‌వలన నష్టానికి గురైన ప్రాంతాలను పరిశీలించేందుకు శనివారంనాడు కేంద్రబృందం గుంటూరు జిల్లాకు వచ్చింది. రాత్రంతా దుగ్గిరాల, దేవేంద్రపాడు రోడ్లను, తెనాలి-పెదకూరపాడు రోడ్‌ను పరిశీలించి దుగ్గిరాల, తెనాలిలో ధ్వంసమైన అరటి, పసుపుతోటలను పరిశీలించారు.

ఆ తర్వాత తుమ్మెళ్ళ, యాజలి, ఎంతూరు, కర్లపాలెంగ్రామాలలో తడిసిన ధాన్యం, గడ్డివాములను పరిశీలించారు.

తదనంతరం కేంద్ర బృందం తుఫాన్‌కు గురైన తెనాలి డివిజన్ పర్యటనకు బయలుదేరి వెళ్ళింది. ఈ బృందం వెంట కలెక్టర్ జన్నత్ హుస్సేన్, జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్.ఎం. గోనెల, తెనాలి సబ్‌కలెక్టర్ శ్రీ తోషి, గుంటూరు ఆర్‌డిఓ శ్రీ ప్రేమచంద్ తదితరులు వున్నారు.

అక్టోబర్, నవంబర్ నెలల్లో మూడు సార్లుగా వచ్చిన తుఫాన్‌కు గుంటూరు జిల్లాలో రు. 2795 లక్షలు ఆస్తినష్టం సంభవించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ జన్నత్ హుస్సేన్ శనివారంనాడు జిల్లాలో తుఫానుకు గురైన ప్రాంతాలను సందర్శించిన కేంద్ర ప్రతినిధి బృందానికి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నాడు.

కేంద్ర బృందంలో శ్రీ మాథ్యూస్, సిన్హా, జాయింట్ ఉన్నాడు.

తుఫానుకు గురైన గుంటూరు జిల్లాలోని (వంటంను) పలు మొక్కలను శనివారంనాడు పరిశీలిస్తున్న కేంద్ర బృందం

అక్టోబరులో వచ్చిన తుఫాన్‌కు 75 లక్షం 50 వేలు నవంబరు మొదటి వారములో వచ్చిన తుఫాన్ ప్రభావంవలన 252లక్షం 89 వేలు, నవంబర్ రెండవ వారంలో వచ్చిన తుఫాన్‌కు 24 కోట్ల 66 లక్షలరూపాయలు ఆస్తినష్టం సంభవించిందని కలెక్టర్ శ్రీ జన్నత్ హుస్సేన్ చెప్పాడు. దీనికి తగిన ఆర్థిక సాయం అందించవలసినదిగా కోరాడు.

ఈ మూడు తుఫాన్ల ప్రభావం వలన సర్వస్వ పరిశ్రమవర్గానికి 24 వేలు, అటవీశాఖకు రూ 86 వేలు ఆస్తినష్టం సంభవించిందన్నాడు.

వ్యవసాయ విభాగానికి సంభవించిన రూ 1061 లక్షల 93 వేల నష్టం సంభవించిందన్నాడు. దీనిలోపశుసంపదకు రూ. 839 లక్షం 93 వేలు పశ్చిపంటకు 10 లక్షం 16 వేలు, పోగాకుకు 12 వేలు, వెదురుకనకు 2 లక్షల 59 వేలు, చెరకు పంటకు 3 లక్షల 73 వేలు, ధనియాలకు 60 వేలు,వప్పు దినుములకు 13 లక్షల 20వేలు, ఆవాలు పంటకు లక్ష60వేలు,అరటిపంటకు 186 లక్షలు, మినుములపంటకు 2 లక్షల 50 వేలు, కందిపంటకు లక్ష 50 వేలు ఆస్తినష్టం సంభవించిందన్నాడు.

గుంటూరు కెనాల్‌కు 24 లక్షం 75 వేలు, మైనర్ ఇరిగేషన్‌కు 8 లక్షం 80 వేలు, డ్రయిన్స్‌కు లక్ష 8 వేలు, పి. డబ్ల్యు.డి రోడ్లు దెబ్బతిన్నందుకు రూ. 610 లక్షల 50 వేలు, ఇతరరోడ్లకు 136 లక్షల 50 వేలు, భవనాలుదెబ్బతిన్నందుకు 34 లక్షల 90 వేలు, చెరువులకు 235వేలు,రూరల్‌వాటర్‌సప్లైకు 105 వేలు ఆస్తినష్టం సంభవించిందని కలెక్టరు అన్నాడు.

జిల్లాలోని మొత్తం 10 మున్సిపాల్టీలకు 15.6లక్షల 31వేలు ఆస్తినష్టం సంభవించిందన్నాడు. మున్సిపాల్టీల్లోని భవనాలు దెబ్బతిన్నందుకు 14లక్షల 30 వేలు,రోడ్లకు 94లక్షల 98వేలు డ్రెయిన్స్‌కు 15లక్షల 93వేలు, మంచినీటి సరఫరా పథకాలకు 18 లక్షలు దీపిదీపాలకు 4లక్షం 25వేలు ఆస్తినష్టం సంభవించిందన్నాడు.

జిల్లాలోని 7 డెయిరీఫేం క్రింద 377 లక్షల 98వేలు ఆస్తినష్టం సంభవించిందన్నాడు. నల్లమడ డ్రెయినేజీకి 214 లక్షలు, రొంపేరు డేనిస్‌కు 3లక్షలు, కాలిమెల్ల డేనిస్‌కు 31.50వేలు, తుంగభద్ర డైస్ డేనిస్‌కు 47 లక్షల 81 వేలు, కేపర్లా మెయిన్‌డైస్ డేనిస్‌కు 42లక్షల 67వేలు, బట్టిప్రోలు డైస్‌కు 25 లక్షలు ఆస్తినష్టం సంభవించిందన్నాడు. (వి)

పోకిరిచేష్ట ప్రాణంతీసింది

మంగళగిరి, డిసెంబరు 19 : "నేటిదాలే రేపటి పాటలు" అనే దానిని పచ్చి అబద్ధంగాను, అక్షరాలా నిరూపించి, నేటి దాలే రేపటి రోమియోలు అని నిరూపించాలని పాపత్రయపడ్డ ఓపన్నెండునంవత్సరాల శ్రీనివాసరావు, తుంటరితనం వలన, అదే వయస్సు కలిగిన రామకృష్ణ అనే బాలుడి మరణానికి దారితీసింది.

జి. శ్రీనివాసరావు (12) స్థానిక కాన్వెంటులో 6వతరగతి చదువుతున్నాడు. ఈ వయస్సులో ఇతను ప్రేమ లేఖలు రాయగల స్థితిలోకి వచ్చాడనడానికి ఉదాహరణ ఇతను ఒక హైస్కూలులో చదువుతున్న శ్రీ రామకృష్ణ (12) అనే బాలునికి అదే స్కూలులో చదువుతున్న సుధాత (12) అనే బాలికకు ప్రేమలేఖ వ్రాసి మజాతకుతూలేఖను అందజేయమని శ్రీనివాసరావు రామకృష్ణకు లంచమిచ్చి రామకృష్ణ సుజాతకు ఎట్టకేలకు అందచేశాడు.

అయితే ఆ వయస్సులో ప్రేమలేఖ అందుకోవటం చూసిచెడిపోవుతుకంలో పెడుతుంటగా వ్రక్కచున్న స్నేహితురాండ్లు ఆవమయంలో వున్న టీచరుకు చూపించి బాలికకు రామకృష్ణ బుద్ధిచెప్పమని అన్నారు.

ఆ రోజు రామకృష్ణ స్కూలుకు మానటం జరిగింది.

పాయంత్రం రామకృష్ణ స్నేహితులు అతనిని కలసి టీచరు నిన్ను కొడతాడు అని చెప్పటం జరిగింది. అంటితో రామకృష్ణ రయిపడి, తన బుంటిలో కూడా చెప్పకుండా పాయంత్ర సమయంలో ఇంటిముంది మాయమై తెల్లారి బావిలో పనిపోయి శవంగా తేలటం జరిగింది.

ఈ విషయమై రామకృష్ణ తండ్రి గోవర్ధనరావును విలేఖర్లు అడగగా ఇది ఏలా జరిగిందో నాకు అంతు పట్టటం లేదని. నేను బుంకా మా అబ్బాయి మరణించాడనడాన్ని నమ్మలేకపోయన్నాం అన్నాడు.

స్థానిక ఎ.పి.ఎస్.సిలో గోవర్ధనరావు ఉద్యోగం చేస్తున్నాడు.

మరి శ్రీనివాసరావు ఆ పలు ఆ ప్రేమలేఖ వ్రాశాడా ? లేక ఇంకెవరైనా వ్రాసి అతనికి అందజేశారా? కేవలం భయంతోనే రామకృష్ణ మరణించాడా? అనేది అర్థం కావటంలేదు. (వి)

సి. ఎస్. శాస్త్రిపై ఛార్జిషీటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 19 : ఆంధ్ర మంగా పెక్కు అక్రమాలు సంపాదించాడని పేర్కొంటూ, రాష్ట్ర అవినీతి నిరోధక శాఖలో రిటైర్ అయిన సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ సి. ఎస్. శాస్త్రిపై ఎ.సి.బి. స్పెషల్ స్పెషల్‌జడ్జి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది.

ఎ. సి. బి. డైరెక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్ "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ పై విషయం తెలిపాడు.

శ్రీ శాస్త్రికి పెక్కు ఆస్తులు పది లక్షలకు పైగా పెరుగుపున్నవని అన్నాడు. లోగడ ఆయనపై రహస్యాల కేసును రిజిష్టరు చేసి ఆయన ఇంటిపైన, హైదరాబాద్, నికింద్రాబాద్, కర్నూలు,నెల్లూరు మొదలైన ప్రాంతాలలో వున్న ఆయనసంబంధుల ఇళ్ళపైనా ఏకకాలంలో దాడులు జరిపి అక్రమ ఆస్తులను కనుగొన్నట్లు తెలిపాడు.

జంటనగరాల చుట్టుపక్కల శ్రీ శాస్త్రికి విలువైన భూములున్నాయని, నగరం మధ్యలో అధునికమైనఇళ్లు ఇళ్ళస్థలాలు వున్నాయని సుమారు 15 వ్యాపార సంస్థలలో ఆయన పేరు మీద, ఆయన కుటుంబ సభ్యులపేర్లమీద రు 8లక్షలు వాటాలు రూపంలో వున్నాయని శ్రీసుశీల్ కుమార్ వివరించాడు.

22న రాజీవ్ నెల్లూరు, హైదరాబాద్ పర్యటన

హైదరాబాద్,డిశంబరు 19: ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ ఈనెల 22వ తేదీన హైదరాబాద్, నెల్లూరు పర్యటనకు వస్తున్నారు.

శ్రీ రాజీవ్‌గాంధీ రమిళనాడులోని కాంచీపురంనుంచి అరోజుమధ్యాహ్నం 3గంటలకు నెల్లూరువచ్చి కాంగ్రెస్ భవనానికి ప్రారంభోత్సవంచేసి ఒక బహిరంగసభలో ప్రసంగిస్తారని భావించబడుతున్నది. బహిరంగసభ అయిన తరువాత ఆయన మద్రాసుకెళ్ళి అక్కడినుంచి హైదరాబాద్‌కు విమానంలో చేరుకుంటాడు.

దేశంలోని విమానాశ్రయం నుంచి నేరుగా శ్రీ రాజీవ్‌గాంధీ నర్లా ప్లానెట్రియానికి వెళ్ళి అక్కడ ప్రాచీన జ్యోతిశ్శాస్త్రంపై జరిగే ఒక అంతర్జాతీయ సెమినార్‌లో పాల్గొంటారని భావించబడుతున్నది.

ప్లానెటోరియంలో రెండు గంటలు పైగా గడిపిన అనంతరం ప్రధాని పబ్లిక్‌గార్డెన్స్‌లోని బాలాపోలోకు వెళ్ళి కాంగ్రెస్(ఐ) లెజిస్లేటర్ల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ఆయన నేరుగా అక్కడనుంచి విమానాశ్రయానికి వెళ్ళి ఢిల్లీ వెళ్ళిపోతారు.

చిట్టాలతో పొద్దుపుచ్చుతున్నారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 19: తెలుగుదేశం పార్టీని కాంగ్రెసేతర పార్టీగా భావించగలంగాని, మిత్రపక్షంగా భావించడంలేదని టి. డి. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు స్పష్టం చేశాడు.

శనివారం శ్రీ నాయుడు ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ చంద్రబాబు నాయుడు ఇటీవల చేసిన ప్రకటనపై పైవిధంగా వ్యాఖ్యానించాడు.

తెలుగుదేశంపార్టీ తనను ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించుకోమనండి, తన పైనని ఏమిటో స్పష్టం చేయాలి, కాంగ్రెసేతర పార్టీలను దూరం పెంచగానికి, తెలుగుదేశం ప్రజలను దూరపరుచుకోవడానికి కారణాలు పరిశీలించుకోమనండి, ప్రజాస్వామిక వ్యవస్థ చేపట్టడం, కాంగ్రెస్ సంస్కృతిని నిలదొక్కుకోవడం మన్నగాని అంటాడై అర్థమవుతుంది చేసుకోమనండి అప్పుడు చూద్దాం అని శ్రీ నాయుడు అన్నాడు.

రాజకీయాల్లో హత్యలను అపరాధంగాని, అర్థహత్యలను అపరాధం అని ఆయన అన్నాడు.

మన్నీ పరోక్షాలు కేంద్రం కుట్రకు తెలుగుదేశం గురిఅయితే గుంటూరు మాదిరిగా టి.డి.పి. కనుమరుగు అవుతుందా అని ప్రశ్నించగా, నేడు మన్నా రెడ్డిలుమా అని ఆయన తిరిగి ప్రశ్నించాడు.

రాష్ట్ర పరిపాలనలో పూర్తిగా మార్పు తీసుకురావడానికి, ప్రజల దృష్టిని మళ్ళించేందుకు చిట్టాలు నాయకులు పొద్దుపుచ్చుతున్నారని శ్రీ నాయుడు అన్నాడు.

అనేక ముఖ్యమైన అంశాలపై నిర్ణయాలు తీసుకోలేకపోవడం, తీసుకొన్న వాటిని అమలు జరపకపోవడంతో పాటు రచ్చకాహిత్యంకూడా తోడయిందని ఆయన అన్నాడు.

అవికాదుంటు ఎవరికీ నిర్ణయాలు తీసుకొనే స్థితి కూడా లేకుండాపోయిందని ఆయన అన్నాడు.

ప్రభుత్వం పనిచేయడం లేదంటూ కిందిఅంశాలను ఆయన ప్రస్తావించాడు.

రాజధానికి ఎక్కడ నుంచి నీరు ఇవ్వాలన్న దానిపై నాలుగేళ్లుగా ఒక నిర్ణయం తీసుకొనలేకపోయింది.

శ్రీశైలం ఎడమగ్రాంచి కెనాల్‌మార్గం సొరంగమా, ఎత్తిపోతలపథకమా అన్నది నిర్ణయం కాలేదు. ఎవరకు ఇప్పుడో కమిటీ వేశారు.

సహకార బ్యాంకర్ ప్యాక్టరీలను రైతులకు చేశామన్నారు. ఆ నిర్ణయం అమలు కాలేదు.

86లో కార్మిక పరిషత్ ఏర్పాటు చేశారు. అది ఎక్కడదుందో తెలియదు. ఉన్న హౌస్కీపింగ్ కమిటీలను కూడా రద్దుచేశారు.

హరిజనవాడల్లో దేవాలయాలు నిర్మాణం 83 నుంచి ఆగిపోయింది. అసలు దేవాలయాలు అరుపాక్షుల మారింది.

అసెంబ్లీ సంహా సంప్రదింపుం సంఘం ప్రతి నెలమూసాంపు సమావేశం జరపాలని పుంగగా ఐదుసిళ్ళలో నాలుగుసార్లు మాత్రం కలిసింది.

ఆంధ్రా, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ చాన్సెలర్ పోస్టులు 8 నెలలుగా, మరోటి ఏడాదిగా ఖాళీగా వున్నాయి.

ప్రకృతి వైపరీత్యంపై సలహాసంఘం గత ఏడాదిగా సమావేశం కాలేదు.రాష్ట్రమంతా వరుసగా కరువు, తుఫానులు వచ్చినా.

85 మార్చి నుంచి గ్రామపంచాయితీలకు ఎన్నికలు వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. రెండు తరవలు హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.

84లో సంటం ధీమవరకం వచ్చిన పరిస్థితుల్లో అమలు జరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకోవడంలేదు.

క్రింద్రస్థాయిలో ఉన్నతి సంపాదించుకుంటూ వస్తున్నారు. రెండు తరవలు హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.

84లో సంటం ధీమవరకం వచ్చిన పరిస్థితుల్లో అమలు జరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకోవడంలేదు.

క్రింద్రస్థాయిలో ఉన్నతి సంపాదించుకుంటూ వస్తున్నారు.

ప్రభుత్వ మాంద్యంపై బి. జె. పి. చార్జిషీటు

సంఘాలు, అనలిడ్‌మెంటు కమిటీలు, ఫుడ్ అడ్వైజరీ కమిటీలు నామమాత్రంగా పడివున్నాయి.

ఫిర్యాదులు, సమస్యలని ఛాగాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు.

వర్కర్లైట్ల దొస్తున్నాయి పెరిగాయి.

అనేక ప్రధాన సమస్యలపై నిర్ణయాలు తీసుకోవడం, వాటిని అమలు జరపడంలేనిది ఎక్కడాలేకుండా పోయిందని శ్రీ నాయుడు అన్నాడు.

అసెంబ్లీ సమావేశం గ్రహణం పట్టిందని, 78-83 మధ్య 257రోజులు నిరవధికంగా అసెంబ్లీ సమావేశం జరగా, తె.దే. వచ్చాక 228రోజులు మాత్రం సమావేశమైందని అంటూ,ఎవరికి పంద రోజులు సమావేశాలు జరుపుతారు అన్న హామీ ఎక్కడకు పోయిందని ఆయన ప్రశ్నించారు.

5వేల టీచర్లపోస్టులు, 1650 లెక్చరర్ల పోస్టులు,700డాక్టర్లపోస్టులు,237 లేడీడాక్టర్లలో సగం ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నాడు.

3వేల్లగా స్పెషల్‌టీచర్లు అనాలుగు పదుల టీచరంగానే కొనసాగుతున్నారు అని ఆయన అన్నాడు.

పెన్షన్లు, ఇళ్ళస్థలాలకోసం మండల స్థాయిలో జిల్లాస్థాయిలో వేల దరఖాస్తులు అపరిష్కృతంగా పడి పుంటున్నాయని అంటూ, చిట్టాలు నాటకాలు ఆపి వాస్తవంలోనికి రావాలని ఆయన తెలుగుదేశానికి హెచ్చరిక చేశాడు.

ఏడాదిపాటు ఉత్తరాల నిలుపుదల

బి.జె.పి. రాష్ట్రకార్యదర్శి డా. ఎం. డి. రామారావుకు ఏడాదిగా ఉత్తరాలు, పార్సిల్లు అన్నివిధాల వేరాలని, తపాలా చట్టం 26 సెక్షన్ క్రింద వాటిని తిరిగిపట్టి నట్లు ఆ శాఖ సమాధానం చెప్పిందని శ్రీ నాయుడు చెప్పాడు. ఈ విషయాన్ని పార్లమెంటులో తమ నాయకుడు ద్వారా ప్రస్తావించనున్నట్లు ఆయన చెప్పాడు.

త్రిపుర బంద్

అగర్తలా, డిసెంబరు 19 : 24 గంటల రాష్ట్రవ్యాప్తబంద్ సంపూర్ణంగా శనివారంనాడు ప్రశాంతంగా స్తంభించిపోయింది. ఈ బంద్ ప్రశాంతంగా జరిగింది.

త్రిపుర దక్షిణజిల్లాలోని చామనుచెపా గ్రామంలో గిరిజనగెరిల్లాలు జరిపినదాడికి నిరసనగా కాంగ్రెస్(ఐ) ఈ బంద్‌కు పిలుపు యిచ్చింది.

ఈ దాడిలో 5గురు పోలీసులు, ఒక మహిళను గెరిల్లాలు కాల్చి చంపారు. మరో ముగ్గురిని గాయపరిచారు.

దొంగడిగ్రీలిచ్చే నకిలీ సంస్థలు

న్యూఢిల్లీ, డిశంబరు 19: విదేశీవిశ్వవిద్యాలయాలనుంచిడిగ్రీలు తెప్పించి అమ్మేస్తామని నమ్మించి విద్యార్థుల జేబులంతో అడుకుంటూ,వేలకు వేలు వారివద్దనుంచి గుంజుతున్న నకిలీ సంస్థలు అనేకం వున్నాయి.

దేశవ్యాప్తంగా అనేక మంది చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకొని గుత్తపెట్టుబడుల నిషేధ వ్యాపార కార్యకలాపాల కమీషన్ (ఎం.ఆర్.టి.పి.) ఈ విషయాన్ని దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే ఈ కమీషన్ దృష్టికి వచ్చిన రెండు కేసుల విషయంలో తమ కార్యకలాపాలను నిలిపివేయవలసిందిగా ఆ సంస్థలకు ఈ కమీషన్ తాత్కాలిక ఇంజంక్షన్లను కూడా జారీ చేసింది.

అక్రమంగా సొమ్ము గుంజుతూ విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్న మద్రాసులోని మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్‌కు విద్యార్థులు దరఖాస్తులు దాఖలుచేసుకోవడాన్ని నిలిపివేయవలసిందిగా కమీషన్ చైర్మన్ జస్టిస్ జి. ఆర్. కృష్ణ ఎక్స్‌పార్టీ ఇంజంక్షన్‌ను జారీ చేశారు.

తమిళనాడు చెన్నాయికు చెందిన శ్రీ పి.ఆర్. రమేష్ విద్యాదుమేరకు రిజిస్ట్రేషన్‌ల డైరక్టర్ జనరల్ చేసిన దర్యాప్తులో, న్యూయార్క్ విశ్వవిద్యాలయం పేరున ఇవ్వబడిన పి. హెచ్.డి. డిగ్రీలు వాస్తవానికి ఆ విశ్వవిద్యాలయంవి కావని, స్టాంటన్ విశ్వవిద్యాలయంకు సంబంధించిన వని వెల్లడయింది.

ఈ మేనకు భారతలోని అమెరికన్ ఎక్స్యుకేషనల్ ఫౌండేషన్‌కు ఆ కమీషన్ లేఖలు వ్రాయగా, మిస్సౌరి అంతర్జాతీయ విశ్వవిద్యాలయం, క్లేటన్ విశ్వవిద్యాలయం, తూర్పు గార్గియా విశ్వవిద్యాలయం, న్యూపోర్టువిశ్వవిద్యాలయం,స్టాంటన్ విశ్వవిద్యాలయాలు అధికారయుతమైనవికావని తమ రికార్డుల్లో వున్నట్లు సమాధానం వచ్చింది.

మరొక విద్యార్థి విద్యాదుమేరకు అధికారిక సంస్థలు, టెలిఫోన్‌లోగాని, టెలిఫోన్ డైరక్టరీలలోగాని స్టాంటన్ విశ్వవిద్యాలయం పేరులేదని అమెరికా సమాచారసంస్థ తెలియచేసింది.

మద్రాసు సంస్థను కలిసి ఈ సొమ్మును తిరిగియివ్వాలని కోరవలసిందిగా సమాచారసంస్థ అవిద్యార్థికి తెలియచేసింది. ఆసంస్థ నుంచి ఏటువంటి హామీలు అందకపోయినట్లయితే భారత అధికారులకు తెలియచేయాలని కూడా సమాచారసంస్థ ఆ విద్యార్థికి వ్రాసింది.

తనను మోసంచేసిందని గుర్తించిన అనంతరం ఆవిద్యార్థి మద్రాసు సంస్థకు లేఖవ్రాశాడు. 12వేల రూపాయలు సొమ్ము తిరిగియిచ్చి వేయడానికి సంబంధించి సంస్థ నిబంధనల్లోలేదని ఆసంస్థ అవిద్యార్థికి లేఖ వ్రాసింది.

భారతదేశంలో స్థిరపడిన ఆమెరికావిశ్వవిద్యాలయం డిగ్రీలు ఇవ్వలేదని ఎం.ఆర్.టి.పి. కమీషన్ జరిపిన దర్యాప్తులో వెల్లడయింది. అటువంటి డిగ్రీలు ప్రదానం చేసేందుకు ఆసంస్థను ప్రభుత్వం గుర్తించలేదనికూడా దర్యాప్తులో స్పష్టమైంది.

ఈసంస్థ నిర్వాహక మండలిలో అనేకమంది ప్రముఖులు వున్నట్లు ఆ కమీషన్ కనుగొన్నది. సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి శ్రీ హెచ్.ఆర్. ఖన్నా, జస్టిస్ ఎ.ఎస్.గ్రోవర్, రెస్ట్ సెంట్ జనరల్ జె.ఎస్. అర్కో, భారతప్రభుత్వ మాజీకార్యదర్శి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత శ్రీ ఎస్.ఎస్. గిల్ వంటి వారుపున్నట్లు ఆ కమీషన్ పేర్కొన్నది.

శ్రీ రమేష్, శ్రీగుప్తాంశు సంబంధించిన కేసులో స్టాంటన్ విశ్వవిద్యాలయం డిగ్రీల ప్రమాణాలను గూర్చి ఎం.పి.ఎ. తప్పుడు సమాచారం ఇచ్చినట్లు అనుమానంగా వుందని కమీషన్ తెలియచేసింది.

స్టాంటన్ విశ్వవిద్యాలయం బి.ఇ. (సివిల్ ఇంజినీరింగ్) డిగ్రీని మద్రాసు సంస్థ శ్రీ గుప్తాకు ఇచ్చిందని నోటిఫికేషన్ కోసం శ్రీ గుప్తా ఆ విశ్వవిద్యాలయానికి వ్రాసినలేఖలు అటువంటి విశ్వవిద్యాలయమేదీ లుక్కడ లేదని సూచిస్తూ తిరిగి పంపాయని కమీషన్ తరపు న్యాయవాది శ్రీ ఓ. పి. కుపా తెలియచేశారు.

ఇటువంటి కార్యకలాపాలు ప్రజల ప్రయోజనానికే కాకుండా, విద్యార్థి భవిష్యత్తుకు హానికరమని ఆ కమీషన్ తన ఉత్తర్వులో పేర్కొన్నది.

అనేకమంది విద్యార్థులు ఈ విధంగా సొమ్ము వృథా చేస్తున్నందున తాత్కాలిక ఎక్స్‌పార్టీ ఇంజంక్షన్ జారీ చేయవలసిన అవసరం ఎంతైనా వుందని, తిరిగి ఉత్తర్వులు జారీ చేసేవరకు ఈ ఇంజంక్షన్ కొనసాగుతుందని ఆ కమీషన్ తెలిపింది.

ఈ పైకేసులను దృష్టిలో వుంచుకొని, అటువంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లయితే దర్యాప్తుకోసం కమీషన్‌కు తెలియజేయవలసిందిగా దేశంలోని విద్యార్థులకు కమీషన్ తెలియజేసింది.

[illegible]

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19 : తెలుగుదేశంపార్టీ భావన సర్వులకు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే వాటిని పరిష్కరించడానికి వీలు కొనవలసిన కార్యాలను సూచించేందుకు బుధవారం శాసన సభ్యులతో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఒక కమిటీని నియమించారు. గవర్నరు నారు ఉపయం. విద్యాసంస్థల జరిగిన లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఈ కమిటీ నియామకం గురించి ఆ మేరకు ప్రకటించినట్లు పత్రికాధిపతి పద్మనాభం తెలిపారు.

శ్రీయుతులు రోశయ్య విద్యాధరరావు, శ్రీ సి. హెచ్. హరిరామజోగయ్య, అనంతరావు, ఎన్. రామనంద్రారెడ్డి రాజధానులో పర్యటనలు కమిటీ శాసన సభ్యుల్ని కలసి వారుపడుతున్నారు తెలుసుకోవడమేకాక పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన అగాధాన్ని పూడ్చడానికి అవసరమైన సిఫార్సులు చేస్తారు ముఖ్యమంత్రికి 10 రోజులలోగా నివేదిక సమర్పిస్తుంది.

గతంలో జరిగిన సమావేశాల్లో మారిన కాక ఈరోజు జరిగిన సమావేశంలో చాలా నిర్మాణాత్మకంగా మన అభిప్రాయాలు చెప్పగలిగినట్లు తెలుస్తున్నది. శాసన సభ్యులకు అభిప్రాయం కలిగిస్తున్న పని ప్రభుత్వం కలగలేదనిఅందువల్ల ప్రజలకు న్యాయంచేయలేక పోతున్నామని పలువురు శాసనసభ్యులు వాపోయారని అంటున్నారు.

శ్రీ విద్యాధరరావు,శ్రీదర్శనాలు, శ్రీ హరిరామజోగయ్య, శ్రీ రామచంద్రారెడ్డి (మాజీ మంత్రి) ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు. తాత్కాలిక సభ్యులను ఆగౌరవ పర్చేవిధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వకుండా ముఖ్యమంత్రి వివరణ ఇచ్చినట్లు తెలిపింది.

అయితే చిన్నపాటి లోటుపాట్లు గుర్తించి కమిటీ నివేదిక వచ్చిన తరువాత తగు చర్యలు తీసుకోగలమని సభ్యులను ఆయన సంతృప్తి పరిచినట్లు తెలుస్తున్నారు.

తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆదేశ్యంయినందువల్ల జనవరి 9వ తేదీ విజయవాడలో ప్రజలకు

(మిగతా 2 వ పేజీలో)

[illegible]

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19: ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుపై అసెంబ్లీ వెలుపల హైకోర్టులోను వచ్చిన ఆరోపణలకు ఒక సమగ్ర ప్రకటన ప్రభుత్వం వ్యయంలో తయారుచేయించి ముఖ్యంగా పంపిణీ చేయవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు సమావేశం నిర్మించిందని అసెంబ్లీలో జనతాపార్టీ నాయకుడు శ్రీ వి. విశ్వనాథ్ అన్నారు.

శనివారంనాడు ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుపై అసెంబ్లీలో ఆరోపణలు ఎదురు చేశారు. ఎవరికి ఆయన ఆరోపణలకు సంబంధించి వివరణ ఇచ్చారో తెలియజేయలేదని అన్నారు.

సెస్సు లత్యవసర ప్రజాప్రాముఖ్యం గల అంశాలను ప్రస్తావిస్తే కేవలం ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్‌పై ఇటీవల వచ్చిన ఆరోపణలను ఈ శాసనసభ సమావేశాలను వినియోగించుకున్నారని ఆయన ఆరోపించారు.

ప్రజల ధనం, విలువైన సమయాన్ని శాసనసభ సమావేశాలలో దుర్వినియోగం చేశారని ఎన్ని ప్రశ్నలు ఇచ్చినా అనుమతి నిరాకరించడంవల్ల ఎం.ఎల్.ఏ.లకు ప్రభుత్వం పని తీరును ప్రజలకు వివరించడానికి అవకా

EDUCATIONAL

Govt. RMP రజిస్ట్రేషన్ BAMS డిగ్రీ వివరాలకు రూ. 5/-లు ఎం. ఓ. పంపి పొందండి.

Gandhi Medical Institute, Tirupati-517 501

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఈ క్రింది పనులుగాను తగిన తరువాతికి చెందిన అర్హోదిత కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు 28-12-87 నాటికి 15 ఇంజనీర్ డ్రై డాక్ అండ్ విశాఖపట్నం డోక్, 9 బి.ఆర్.ఎస్.డి. ఏరియా, కంచరపాలెం పోస్ట్, విశాఖపట్నం -530008 వారిచే కోరబడుచున్నవి. (ఎ) విశాఖపట్నంవద్ద టెక్నికల్ బిల్డింగ్ (ఎ.ఎస్.టి.టి.)నకు వైర్ ప్రొటెక్షన్ సిస్టంను పోలీస్ గ్యాస్ సిస్టం మరియు ఇతర సిస్టంలలో ఏర్పాటు చేయుట. అంచనా విలువ రూ. 56.00 లక్షలు. దరావత్తు సొమ్ము రూ. 60,000/- (బి) విశాఖపట్నంవద్ద టెక్నికల్ బిల్డింగ్ (ఎ.ఎస్.టి.టి.)నకు ఎయిర్ కండిషనింగ్ ఏర్పాటు చేయుట. అంచనా విలువ రూ. 65.00 లక్షలు. దరావత్తు సొమ్ము రూ. 65,000/- (సి) విశాఖపట్నంవద్ద టెక్నికల్ బిల్డింగునకు (ఎ.ఎస్.టి.టి.) ఫెలుపం ఎలెక్ట్రికల్ ఫిట్టింగ్స్ ఏర్పాటు. అంచనా విలువ రూ. 50.00 లక్షలు. దరావత్తు సొమ్ము రూ. 55,000/-. ఇతర వివరాలకు 9-12-87 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davd. 683 (1229) 87

శ్రీ గుంటూరు 3వ అదనపు మున్సిఫ్ కోర్టులో

ఐ.ఎ. నెం. 3433/86
ఓ. యస్. నెం. 293/86

పటరాజ ట్రేడర్సు జనరల్ మర్చంట్సు మరియు కమీషన్ ఏజెంట్సు, పార్టనర్షిప్ వారపు కి.వై. మేనేజింగ్ పార్టనర్ మెట్టు కృష్ణారెడ్డి, గుంటూరు...పిటీషనరు/వాది

ఎదిరి

మూరె శ్రీనివాసులురెడ్డి వగైరా.

... రెస్పాండెంట్సు/ప్రతివాదులు

నోటీసు

టు :
1వ రెస్పాండెంట్ :

మూరె శ్రీనివాసులురెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి సాకిన్. గారవరము కావలిబాలూకా అండ్ డి. యమ్. పి. మరియు అళ్ళగడ్డ గ్రామము, కర్నూలు, డి.యమ్.పి.

యీ నెంబరు దావాలో 14-7-86వ తేదీన పైకోర్టువారు పాస్ చేసిన ఆర్డరును రద్దుపరచి దావాను తిరిగి ప్రాయిలు లోనికి తీసికొనవలసినదిగా పిటీషనరు - వాది యీ నెంబరు పిటీషను దాఖలు చేయగా పీవు నోటీసు లిపికోవుండుట వేపుద్వారా తెలియచేయుటకు / నోటీసు నిమిత్తము 28-1-88 వ తేదీకి వాయిదా వేసి వున్నాడు. పీకు అక్షేపణలున్నయెడల పైకోర్టు వారి ఎదుట హాజరు అయి తెలుపుకోవలసివది. లేనియెడల మరోసమంబు తీర్మానించబడును.

పిటీషనరు తరపు అడ్వొకేటు
(కోటంరాజు శేషచంద్రమౌళేశ్వరరావు)
అడ్వొకేటు, గుంటూరు.
13-12-87.

భూసేకరణ ప్రకటన

5-ఎ సమూనా

ఆర్.సి.నెం. డబ్ల్యు2/974/85 తేది : 27-11-87

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 3-72 ఎకరాలు విస్తీర్ణంగల భూమి ప్రజాహితకార్యాలకు అంటే జంషీన పర్గమునకు ఇండ్ల స్థలము నిమిత్తము అవసరమై వుందని భూసేకరణ చట్టములోని 3,7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు కనిగిరి మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తరువును జారీచేయవలసివదిగా ఆదేశించవలయుందని ప్రకాశంజిల్లా కలెక్టరుగారు ఆ చట్టములోని 3వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (1)(2)వ ఉప విభాగంలో క్రింద ప్రకాశంజిల్లా కలెక్టరుగారు ఆ చట్టములోని 9వ విభాగపు (1)వ ఉప విభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకోవలసిందనికూడ ఆదేశిస్తున్నారు.

ఆ భూమి ప్లానును కనిగిరి మండల రెవిన్యూ అధికారి కార్యాలయములో వుంచడమైనది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయములోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలం : కనిగిరి గ్రామం : కనిగిరి

సర్వే నెం.	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణం ఎ.సెం.	పాగు భూమి లేకవీడు
399	స.పుంజ	1. దబ్బవాటి సుందరరామయ్య	1.30	
		2. గానుగుంట సత్యం		
		3. గానుగుంట రాములు		
		4. గానుగుంట వెంకయ్య		
400/2		1. గానుగుంట సత్యం		
		2. గానుగుంట రాములు		
		3. గానుగుంట వెంకయ్య		
		4. చలువాటి సుందరరామయ్య		
		మొత్తం :	1.03	

(సం.) డా॥ యస్. జయప్రకాష్‌నారాయణ్,
కలెక్టరు, ఒంగోలు.

సహకార ప్రాతిపదికపై ఆరోగ్య కేంద్రాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19 : రాష్ట్రంలో మండల కేంద్రాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సహకార సూత్రం ప్రాతిపదికపై నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు శనివారం చెప్పారు.

ఈ ప్రాతిపదిక ప్రకారం మండల కేంద్రాలను ప్రజలు తరచు సందర్శించే విధంగా తీర్చడమే కాకుండా ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ధరల అణువైద్య సంఘం 21వ వార్షిక సమావేశాలను ప్రారంభిస్తూ ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఈ సంవత్సరం వైద్య ఆరోగ్య రంగానికి రు. 220 కోట్లు కేటాయించామని, వైద్య శాస్త్రాల విశ్వవిద్యాలయం ఏర్పాటు, విశాఖ ఆర్థో పెడిక్ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా గుర్తించడం వంటి చర్యలు తీసుకొని వైద్యరంగంలో రాష్ట్రాభివృద్ధిని సాధించిందని ఆయన తెలిపారు.

మానవ విశ్వాసానికే కాక మానవ మరణభయానికి కూడా లోబడ్డదే అణు శాస్త్రాన్ని సమున్నతమైన పద్ధతిలో మానవ సంక్షేమానికి వినియోగించవలసిన అవసరమని ఆయన చెప్పారు.

అభివృద్ధి చూస్తే అణువైద్యం గురించి చర్చించే సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత వున్నదని ఆయన చెప్పారు. సమావేశానికి అమెరికానుంచి పలువురు శాస్త్రవేత్తలు హాజరైన విషయం ప్రస్తావిస్తూ ఎంతో గొప్ప దేశమైన అమెరికా మనదేశానికి వివిధ రంగాలలో ఎంతో సహకారాన్ని అందిస్తున్నదని ఆయన ప్రశంసించారు.

సమావేశానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గెర్హ్ ముల్లర్ అణు వైద్యరంగం సాధించిన ప్రగతిని వైడ్‌ద్వారా వివరించారు. భారత్ అణు వైద్యసంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఎ. ఎమ్. థామ్యూల్ అధ్యక్షోపన్యాసంచేస్తూ, దేశంలో అణువైద్య రంగంలో జరుగుతున్న కృషి గురించి తెలిపారు.

93 పరుగులకు ఆల్‌ఔట్

విశాఖపట్నం, డిసెంబరు 19 :

ఇక్కడ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ మేచ్‌లో బోర్డు ప్రెసిడెంట్-11 జట్టు శనివారం తన తొలి ఇన్నింగ్స్‌లో 93 పరుగులకు ఆల్ ఔట్ అయ్యారు. అంతకుముందు తన తొలిఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు 394 పరుగులు చేసింది. బోర్డుప్రెసిడెంట్ జట్టు పాలో‌ఆన్ చేస్తుంది.

వైక్వాడ్ 33, అజయ్‌శర్మ 27, పరుగులు చేశారు, కాగా ఇండీస్‌జట్టు బౌలర్ రూథర్ఫోర్డ్ నాలుగు వికెట్లు తీసుకున్నారు. తయారత రెండవ ఇన్నింగ్స్‌లో రెండువికెట్లు తీసుకున్నారు.

23న ఉపరాష్ట్రపతి తిరుమల రాక

తిరుపతి, డిసెంబరు 19 : ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ ఈ నెల 23నుండుండుసమేతంగా తిరుమలసందర్శిస్తారు. 26 వరకు తిరుమలలోనే వుండి శ్రీవారికి పూజలు జరిపిస్తారని ఐ. ఎస్. డి. తెలిపారు.

ప్రకటన

మ.రా.శ్రీ తూర్పుగోదావరిజిల్లా 3 అడిషనలు వారి కోర్టులో

కాకినాడ

O. P. 195/87

పిటిషనర్లు :
సీలం వెంకటవరం
In the matter of Minors
సీలం నాగవేణి, సీలం విజయలక్ష్మి

రెస్పాండెంటు :
తప్పిడి సూర్యప్రకాశరావు

పై నెంబరు గ్రంథంలో పిటిషనర్లు తరపున తండ్రి వెంకటవరం, పిటిషనర్లు కాబట్టు, కాకినాడ సూర్యరావుపేటలోని 2వ వార్డు, 2వ డ్లాకులోగల 100చ.గ. స్థలం విక్రయము చేయుటకు పెర్మిషనుకు పైనెంబరు గ్రంథం దాఖలు చేసినారు. యిందులో ఎవరికైన అక్షేపణ వున్న పక్షాన 30-12-87న పై కోర్టువారి ఎదుట తెలుపుకోవలెను.

అడ్డాల సూర్యనారాయణ
అడ్వొకేటు, కాకినాడ.

పేటెంట్లు కావలెను

కాన్సర్ ట్రాబ్లిస్లు, హెచ్.డి.పి.ఇ. పాలి ట్రాబ్లిస్లకు హెచ్చు కమీషన్‌పై ఆర్డర్లు బుక్ చేయు పేటెంట్లు కావలెను. దరఖాస్తు చేయండి.

M/s. Chemiproof Corporation
Post Box No. 7785,
Mulund(W) Bombay-400080

బహిరంగ వేలం

కాకినాడలోని గతదివస్పత్రికి విడిపించని వస్తువులు :- 1. శ్రీ దేవరాజ్ కాంతిలాల్ పొదకి, పాన్ బ్రోకరు, పి. టి. యల్, నెం.7వ. 8/177. కాకినాడ, తదుపరి వారి కాలాలు కాంపరిమితిగడిచినప్పటికి విడిపించని 3.9.86నుండి 13-10-86 వరకుగల నెం. 1 నుండి 1519 వరకుగల వస్తువులు 31-12-1987 వ తేదీ ఉదయం 10 గంటల నుండి 8/177. కాకినాడ పేట, తదుపరి బహిరంగముగా వేలం చేయబడును.

K. V. రామకృష్ణారావు,
ప్రభుత్వము నియమించిన వేలంపాటదారు,
No, 11/268. పంకపేట, నెల్లూరు.

భూసేకరణ ప్రకటన

5-ఎ సమూనా

ఆర్.సి.నెం. డబ్ల్యు2/974/85 తేది : 27-11-87

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 3-72 ఎకరాలు విస్తీర్ణంగల భూమి ప్రజాహితకార్యాలకు అంటే జంషీన పర్గమునకు ఇండ్ల స్థలము నిమిత్తము అవసరమై వుందని భూసేకరణ చట్టములోని 3,7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు కనిగిరి మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తరువును జారీచేయవలసివదిగా ఆదేశించవలయుందని ప్రకాశంజిల్లా కలెక్టరుగారు ఆ చట్టములోని 3వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (1)(2)వ ఉప విభాగంలో క్రింద ప్రకాశంజిల్లా కలెక్టరుగారు ఆ చట్టములోని 9వ విభాగపు (1)వ ఉప విభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకోవలసిందనికూడ ఆదేశిస్తున్నారు.

ఆ భూమి ప్లానును కనిగిరి మండల రెవిన్యూ అధికారి కార్యాలయములో వుంచడమైనది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయములోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలం : కనిగిరి గ్రామం : కనిగిరి

సర్వే నెం.	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణం ఎ.సెం.	పాగు భూమి లేకవీడు
676	సర్కారు పుంజ	తోటవల్లి చిన అంకయ్య	1.61	
680/1	"	పొహారి రాగమ్మ భర్త వెంకటపతి	0.34	
	"	ఈదర సుబ్బారావు తండ్రి రామయ్య	0.34	
680/2	"	ఈదర సుబ్బారావు తండ్రి రామయ్య	0.40	
	"	ఈదర రంగయ్య	0.33	
681/1	"	ఈదర దానయ్య	0.62	
	"	ఈదర ముసలయ్య	0.67	
		మొత్తం :	4.31	

(సం.) డా॥ యస్. జయప్రకాష్‌నారాయణ్,
కలెక్టరు, ఒంగోలు.

ఈ నెం 21వ థియేటర్ లో షూటింగ్ ప్రారంభం కానున్న జె. జె. మూవీస్ "వివాహ భోజనంబు" చిత్రం ముహూర్తంలోజ ప్రసాద్ స్టూడియోలో దిరంజీవి అశ్వని, రాజేంద్రప్రసాద్, హరి, జంధ్యాల, జడుకృష్ణ, దాలు ప్రభృతులు.

మినీ ఉక్కుఫ్యాక్టరీల విస్తరణ పథకం

న్యూఢిల్లీ, డిశంబరు 19 : మినీ ఉక్కు కర్మాగారాలను ఆధునికం చేసేందుకు ఉద్దేశించినట్లయితే, వాటిని విస్తరించుకోవడానికి అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మినీ ఉక్కు ఫ్యాక్టరీలు సాలీనా 2.5 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి పెంచేందుకు ఆధునిక యంత్రాలను నెలకొల్పుకోవచ్చునని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పైనెన్సు నిబంధనలు సవరించబడతాయి.

ముఖ్యంగా మినీ ఉక్కు-ఫ్యాక్టరీలలో చిన్నరకం ఫర్నేస్‌లను తొలగించి బారీ ఫర్నేస్ (కొలిమి)లను ఏర్పాటు చేయవలసి వుంటుంది.

ప్రస్తుతం దేశంలో 155 మినీఉక్కు-ఫ్యాక్టరీలు వున్నాయి. వీటి మొత్తం ఉత్పత్తి 42 లక్షలటన్నులు. మరి ఉక్కు ఉత్పత్తిలో 30 శాతం ఈ మినీ ఫ్యాక్టరీలోనే జరుగుతోంది.

ఉత్తరాదిలో 60, పశ్చిమ ప్రాంతములో 46, తూర్పుభాగంలో 28, దక్షిణాదిలో 21 మినీఉక్కు ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. ఈ ఫ్యాక్టరీల సామర్థ్యత ఉత్పత్తులు క్రిందివిధంగా వున్నాయి.

1982-83 లో 22 34 లక్షల టన్నులు, 83-84లో 24.24 లక్షలు, 1985-86లో 27 లక్షల టన్నులు ఉత్పత్తి జరిగింది. ఇది మొత్తం మరి ఉక్కుఉత్పత్తిలో సుమారు 20 శాతం మేరకు వున్నది.

మినీ ఉక్కు ఫ్యాక్టరీలను ఆధునికం చేసి విస్తరించవలిస్తే ఉక్కు ఉత్పత్తులు పెరుగుతాయని సాంకేతిక నిపుణులు సూచించారు.

ఎన్.టి.ఆర్.పై కేసులు జెఠ్మలానీ వాదించకూడదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 19 :

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు వ్యతిరేకంగా హైకోర్టులో దాఖలైన కేసులో ఆయన తరపున ప్రముఖ న్యాయవాది శ్రీ రామ్‌జెఠ్మలానీ వాదించడాన్ని శ్రీ ఎన్.టి.ఆర్.పై ఉన్న అవినీతి ఆరోపణలపర్యాప్తుకు ఏర్పడిన సంఘం దుయ్యబట్టింది.

అవినీతి ఆరోపణలను ఎదుర్కొనే శ్రీ రామారావుతరపున శ్రీ రామ్‌జెఠ్మలానీ వంటి న్యాయశాస్త్ర నిపుణుడు వాదించడం దురదృష్టకరమని సంఘం అధ్యక్షుడు, కన్వీనర్‌లు శ్రీ ఆర్.వర్మనారాయణరెడ్డి, శ్రీ డి. క్యాప్ కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాజీవ్‌గాంధీ అవినీతిపై ప్రతిరోజు ప్రశ్నల వర్షం కురిపించిన శ్రీ రామ్ జెఠ్మలానీ శ్రీ ఎన్.టి.రామారావు అవినీతి ఆరోపణల కేసులో హాజరుకాకూడదని సహజంగా అందరూ ఆశిస్తారని వారు అన్నారు.

సమస్యలపై కమిటి

(1 వ పేజీ తరువాయి)

తెలిపేందుకు ఒక ఉత్సవం ప్రదర్శనగా జరపాలని సమావేశంలో నిర్ణయించారు. మహానాడు జనవరిలో కాకమే నెలలో జరపాలని కూడా నిర్ణయం తీసుకున్నారని తెల్పింది.

ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం మీద వచ్చిన అవినీతి ఆరోపణలన్నీ కాంగ్రెసు కుట్ర అని కొందరు శాసన సభ్యులు వాదించినట్లు తెలుస్తోంది.

మంత్రులకు పరిపాలనలో స్వేచ్ఛ ఇవ్వాలని అలా ఇవ్వకపోతే శాసన సభ్యుడు చెప్పిన పనులు వాడుచేయలేరని కొందరు శాసనసభ్యులు చెప్పగా మంత్రుల అధికారాలను తగ్గించేప్రసక్తి ఏమీ రాదు తీసుకోలేదని ముఖ్యమంత్రి చెప్పినట్లుకూడా తెలిసింది.

కర్షక పరిషత్‌కు నామినేషన్‌లు

కర్షక పరిషత్‌కు ఎన్నికలు జరిపితే శాసనసభ్యులపై అధికారభావం పోతుందని అందువల్ల నామినేషన్‌లు చేయాలని కోరగా ముఖ్యమంత్రి అంగీకరించినట్లు తెలిసింది. రేపటినుంచి మూడు రోజుల పాటు ముఖ్యమంత్రి వివిధ జిల్లాల శాసన సభ్యులు, జిల్లా ప్రకాశపరిషత్ అధ్యక్షులు, ఎం.పి.లతో సమావేశం జరుపుతారని ప్రకటించారు.

20 వ తేదీ చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, అదిలాబాద్ జిల్లాలు. 21వ తేదీన కృష్ణా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప కర్నూలు 22వతేదీ రంగారెడ్డి, మెదక్ నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల శాసన సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశం జరుపుతారు.

వినిమయవస్తు ధరలు విపరీతం

న్యూఢిల్లీ డిశంబరు 19 : గత అక్టోబరులో మనదేశంలోని 18 నగరాలలో వినిమయ వస్తుధరల మాచి సెప్టెంబరులో కన్నా రెట్టింపు అయింది.

పట్నాలో ఈ సూచి అత్యధికంగా 12.7 శాతం వున్నది.

జమ్మూలో 12 6, మీరట్‌లో12.4, రాజకోట్‌లో12.3, శ్రీనగర్‌లో 12.1, విజయవాడ 12, మద్రాసు 11.8, జైపూర్, బొంబాయి, చండీఘర్11.7, ఢిల్లీ 11.3, విజ్జా 10.9, తిరుచ్చి 10.5, అహమ్మదాబాద్ 10.4, ఇందోర్ 10.3,ముజఫర్‌పూర్, అలహాబాద్ 10.2, కర్నూలు 10 శాతం మేరకు వున్నాయి.

షిల్లాంగ్ ధరల సూచి అతి తక్కువగా, అనగా 0.6 శాతం వున్నది.

అఖిల భారత సగటు శాతం 9.3,

శాసనసభ నిరవధికంగా వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 19: వారం రోజులపాటు జరిగిన శీతాకాల శాసన సభ సమావేశాలు శుక్రవారం రాత్రి నిరవధికంగా వాయిదావడ్డాయి.

సమావేశాలు వాయిదా పడినప్పుడు సభలో వివిధ పార్టీల బలాబలాలు :

తె.దే. 198, కాంగ్రెస్(ఐ) 51, సి. పి. ఐ. 10, సి. పి. ఎం. 11, బి.జె.పి. 8, జనతా 3, ఎం.ఐ.ఎం. 4, ఎం. సి.పి.ఐ. 1, ఇండిపెండెంట్లు 7, ఖాళీగా వున్న స్థానాలు 2.

రమేష్‌కృష్ణన్ ఓటమి

గాటన్‌బర్గ్ (స్విడన్), డిశంబరు 19 : శుక్రవారం ఇక్కడ జరిగిన చెస్ వరల్డ్ టోటి ఛైంపియన్‌షిప్‌లో, ప్రవంచ 3వ స్థానం ఆటగాడు హంగ్రీ విశ్వనాథన్ ఆనంద్ శ్రీరామకాడుకు రమేష్ కృష్ణన్‌పై 6-4, 6-1, 6-3 స్కోరుతేడాతో ఓడిపోయారు.

జూన్‌లో టెక్నీషియన్ల ఉద్యోగాలు భర్తీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 19 : రాష్ట్రంలో 600 ఆరోగ్య కేంద్రాలలో మైక్రోస్కోపులు పనిచేస్తున్నాయని, మిగతా కేంద్రాలలో వచ్చే ఏడాది బడ్జెట్‌లో మైక్రోస్కోపులు కల్పిస్తామని వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి డాక్టర్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు.

శాసన సభలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీమతి జి.కుతూహలమ్మ శ్రీ ఎ. దర్మారావు, అడిగిన ప్రశ్నలకు వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ, రాష్ట్రంలో 300 టెక్నీషియన్ ఉద్యోగాలు ఖాళీగా వున్నాయన్నారు, 19 అనుబంధ కళాశాలల్లో 200 మంది శిక్షణ పొందుతున్నారని జూన్ నాటికి వారికి శిక్షణ పూర్తి అవుతుందని, అప్పుడు వారితో ఆ ఖాళీలను భర్తీ చేస్తారని చెప్పారు.

శ్రీ ఆచెన్న అడిగిన మరో ప్రశ్నకు శాఖ మంత్రి శ్రీ ఎమ్. నరసింహులు జవాబిస్తూ 1974-75 నుండి 1986-87 వరకు పెర్యాలు కులాల ఆర్థిక సంస్థ 14.76 లక్షల షెడ్యూల్డు కుటుంబాలకు 77.95 కోట్ల రూపాయలు పైకాన్ని మార్జిన్ మనీగా ఇచ్చామన్నారు. ఈ మొత్తంలో లబ్ధిదారుల నుండి 298 కోట్ల రూపాయలు తిరిగి రాబట్టినట్లు ఆయన చెప్పారు.సాధ్యమైనంతమేరకు ఈ మొత్తం రాబట్టడానికి చర్యలు తీసుకుంటూవున్నారు.

దారిద్ర్యరేఖ దాటి పైకి తీసుకురాబడిన పెర్యాలు కులాల కుటుంబాల సంఖ్యను నిర్ధేశించేందుకు భారతఅడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి, జాతీయ గ్రామీణ వికాసాభివృద్ధిసంస్థ,సామాజిక అభివృద్ధిమండలి మరియు కార్యక్రమం చేపట్టారని,సర్వే పురోగతిలో వుందని శ్రీ నరసింహులు చెప్పారు

ఒకేచోట పన్ను

పూర్తిగా నూలుతో కాకుండా మిల్లులో గాని మరమగ్గాలమీదగాని తయారయిన అన్నివస్త్రాలు పూర్తిగానూలుతో కాకుండా తయారైన హాజరీ వస్త్రాలు, లేదిక్కెరతప్ప ఇతరచక్కెర,పదివైపరి విలువకు మించనటువంటి పట్టు, పీడీలు తప్ప అన్ని ఇతర పొగాకు ఉత్పత్తులపై మల్టీపాయింట్ పన్నుకు బదులు ఒకే చోట పన్ను వేయాలని నిర్ణయించినట్లు వాణిజ్య పన్నులశాఖ మంత్రి శ్రీ కళా వెంకట్రావు చెప్పారు.

వ్యవసాయ గణాంక వివరాల ప్రాధాన్యం

రాజమండ్రి, డిశంబరు 19 : వరదలు, అనావృష్టివంటి ప్రకృతి వైపరీత్యాలు ముందుగానే పసిగట్టి వాటిని ఎదుర్కోటానికి సిద్ధం కావాలని ఇండియన్ టుబాకో లిమిటెడ్ హైదరాబాద్ (పముసు,జల) మేనేజర్, డాక్టర్ టి.డి. ప్రసాదరావు ఇక్కడ గురువారం వ్యవసాయ గణాంక విషయాం భారతీయ సంఘం 41వ వార్షిక మహాసభలలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ తమ ప్రసంగంలో చెప్పారు.

ఈ మహాసభ బిఎస్ఏఎస్ఐటిఆర్ఐ సంయుక్త ఆధ్వర్యాన జరుపబడింది.

అనావృష్టిని, వరదలను ఎదుర్కొనే పద్ధతుల గురించి పరిశోధన జరుగవలసిన అవసరం గురించి ఆయన సూచించారు. ఈ ప్రకృతి వైపరీత్యాల మూలాన వ్యవసాయ రంగానికి కష్టకాలం ఏర్పడిందని ఆయనఅన్నారు. జాతీయ ఆదాయం విషయంలో ప్రముఖ స్థానం వహించే వ్యవసాయ రంగానికి సంబంధించిన అన్ని గణాంక అంశాలను సేకరించవలసి వుందని అన్నారు.

వ్యవసాయోత్పత్తి పెంచవలసిన అవసరత గురించి వ్యవసాయ గణాంక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ సి.కె. జోష్ ఉగ్గడించారు. వ్యవసాయ వున్న బంధు భూముల సాగులోకి తేవాలని చెప్పారు.

డాక్టర్ ఎం.ఎస్. ధారి, శ్రీ ప్రేమ నరేష్ కూడా మాట్లాడారు.

సిఐటి.ఆర్.ఐ. వ్యవసాయ గణాంక శాఖ అధిపతి డాక్టరు ఎస్.ఎస్. మూర్తి, వందన సమర్పణ చేశారు. (పి)

కోడిగ్రుడ్ల ధరలు

విజయవాడ, డిసెంబరు 19 :

విజయవాడ	58-00
కాకినాడ	60-00
విశాఖపట్నం	60-00
నెల్లూరు	52-00
మద్రాసు	64-00
హైదరాబాద్	62-00

మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 19 : కృష్ణా జిల్లా మైలవరం ప్రాథమిక సహకార సంఘంలో పామాయిల్‌నూనె, నిత్యావసర వస్తువుల దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడిన ఆ సహకార సంఘం సూపర్ బజార్ అధికారి శ్రీ ఎకాంబరంను ఈ రోజు సాయంత్రం అరెస్టు చేయటం జరుగుతుందని, ఈ వ్యవహారంపై విజిలెన్సు సూపరింటెండెంట్ హోదాగల అధికారిచే దర్యాప్తు జరిపిస్తామని పౌర సరఫరాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ముత్తా గోపాలకృష్ణ శుక్రవారం అసెంబ్లీలో హామీ ఇచ్చారు.

జైపూర్ చేరిన సతి వ్యతిరేక యాత్ర

జైపూర్, డిశంబరు 19. శ్రీస్వామి అగ్నివేశ్ నాయకత్వంలో ఢిల్లీనుంచి దేవరాలకు ప్రారంభించిన "సతి" వ్యతిరేక పాదయాత్ర శుక్రవారం ఉదయం 10 గంటలకు జైపూర్ నగరంలో ప్రవేశించింది.

పిల్మోత్సవానికు ఆటంకం ఉండదు

మద్రాసు, డిశంబరు 19 : జనవరి 10నుండి జరుపబడనున్నపుణేలో ప్రారంభం కానున్న పిల్మోత్సవానికి ఆర్.డి.ఐ. కేరళ ప్రభుత్వానికి ఓవర్ డ్రాఫ్ట్ చెల్లించడంలో వుంటే పరిస్థితిలో ఏమీ ఆటంకం కల్గదనీ పిలిం ఫెస్టివల్ డైరెక్టరేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దుర్గిళగుప్తా శుక్రవారం చెప్పారు.

పర్వేజ్ కుట్రదారుడే

న్యూయార్క్, డిశంబరు 19 : పాకిస్తాన్‌లో అణుబాంబుతయారీకి ఉపయోగపడే మేలిరకం యురేనియం రహస్యంగా రవాణా చేయడంలో కెనడాలో స్థిరపడిన పాక్ జాతీయుడు అర్షాద్ పర్వేజ్ కుట్ర పన్నినట్లు అమెరికా ఫెడరల్ కోర్టు ధృవీకరించింది.

దిన్నిబట్టి అణుబాంబు తయారీకి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదన్న అనుమానం మరింతగా బలపడుతోంది.

పర్వేజ్‌కు కెనడా పాస్ పోర్టువుంది. ఇరను పారిశ్రామిక జెయిలు శిక్ష, పదిలక్షల రూపాయల జరిమానాకు సిద్ధపడవలసి వున్నది. ప్రస్తుతం ఇరను జెయిలులో వున్నారు.

బెయిల్ దరఖాస్తు విరాకరించబడింది. ఈ కేసుపై ఫెడరల్‌కోర్టు తీర్పు వచ్చే ఫిబ్రవరిలో రానుందని భావిస్తున్నారు.

పర్వేజ్‌పై వచ్చిన అభియోగాలలో పిలిప్పైయారోని ఫెడరల్ కోర్టు ఎనిమిదింటిని ఎరాదు చేసింది. వీటిలో శుద్ధత సంబంధించిన అభియోగాలున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవస్థ, శ్రీకాకుళం

శ్రీకాకుళం జిల్లా

రేకా నంబ్రు 399/87 సి.కె-1 తేది 14.12.87

టెండరు నోటీసు

1) ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ క్రింద శ్రీకాకుళం జిల్లాలో 1988-తేది 1989 సంవత్సరమునకు అనగా 1-4-1988 నుండి 31-3.89 వరకు గల రాయితీపై మొదటి దశగా భారత లోహ సంస్థ గిడ్డంగుల నుండి మండల స్థాయి గోదాములకు దిగుమతి, గోదుమలు, రవాణాచేయు టకున్నూ.

రెండవదశగా జలుమూడు మరియు పోలాకి మండల స్థాయి గోదాముల నుండి చౌక డిపోలకు దిగుమతి, మరియు పంచదార రవాణాచేయుటకు సంబంధించి, రెండవ్లు సీలుచేసినవి కోరబడుచున్నవి.

2) పై రెండు దశలలో రవాణా చేయుటకు వేరువేరు రెండవ్లు దాఖలు చేయవలయును అనగా :

(I) ఆహారసంస్థ గిడ్డంగుల (అమదాలవలస, రాజాం, సోంపేట) నుండి మండల స్థాయి గోదాములకు దిగుమతి, గోదుమలు రవాణా చేయుటకు రెండవ వేరుగాను.

(II) మండల స్థాయి గోదాముల (జలుమూడు, పోలాకి) నుండి చౌక దుకాణములకు దిగుమతి, మరియు పంచదార రవాణా చేయుటకు రెండవ వేరుగాను దాఖలు చేయవలెను మరియు ప్రతి మండలమునకు ఒకటి చొప్పున వేరుగా దాఖలు చేయవలెను

3) రెండవరోపాటు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇ.ఎం.డి) 1వ దశ రవాణా క్రింద రూ. 50,000/-లు అక్షరములో ఏభైవేల రూపాయలు మాత్రము) రెండవ దశ రెండవదు రూ. 5,000/-లు (అక్షరములో

కరువు పనులకు 20 కోట్లు ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 19 :-

రాష్ట్రంలో కరువు పరిస్థితిని ఎదుర్కొనటానికి కేంద్ర ప్రభుత్వాన్ని రు. 546 కోట్ల 10 లక్షలు సహాయం కోరితే కేంద్రం అడ్వాన్సు ప్రణాళిక క్రింద రు. 79 కోట్ల 84 లక్షల పరిమితి విధించిందని, దీనిలో రు. 58 కోట్లు సీలింగ్ క్రింద రు. 22 కోట్ల 9 లక్షలు సాధారణ ఇతర వడ్డులకు ఖర్చు చేయాలని పేర్కొన్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ వి.మదన్ మోహన్ ప్రసాద్ తెలిపారు.

శుక్రవారం రాత్రి కరువు, తుపాను పరిస్థితిపై జరిగిన చర్చకు మంత్రి సమాధానం చెబుతూ పైవిధంగా అన్నారు.

కేంద్రప్రభుత్వం యిచ్చిన అడ్వాన్సు ప్రణాళిక నిధులు దాదాపు రు 80 కోట్లు వచ్చే మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

తుపాను, కరువు ప్రాంతాలలో రైతులకు ఎదురులు విత్తనాలు సబ్సిడీగా సరఫరా చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఎన్.ఆర్.ఇ.పి, ఆర్. ఇ. జి. ఎల్. పి. పథకాలు క్రింద నిధులు దారి మళ్ళించేశారు. దిగువన వున్న వారికి ఎర్పు చేయడం జరుగుతుందని తెలిపారు. తెగిపోయిన చెరువులను, కుంటలకు మరమ్మతులు చేయడం జరుగుతుందని అయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అడ్వాన్సు ప్రణాళిక నిధులకు రాష్ట్ర ప్రభుత్వం ఎర్పు చేయకుండా అకౌంట్ రాయదని, ఖర్చుచేసిన మొత్తాలకు ప్రత్యేకమైన అకౌంటులు వున్నాయని మంత్రి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఆడిట్ నివేదికలు పంపమని రాష్ట్రాన్ని కోరిందని అకౌంటెంట్ జనరల్ ఆడిట్ జనరల్ ఆడిట్ చేస్తే రాష్ట్రప్రభుత్వం నివేదికలు పంపిస్తారని షరతులతో ఆడిట్ పిడ్డుమెంట్ నివ్వలేదు. ఆడిట్ చేయకపోతే ఆ నెపం రాష్ట్ర ప్రభుత్వంపై వచ్చేయడం సబబు కాదని అయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రు 32 కోట్లు మంచినీటి, చిన్నతరహా, మధ్యతరహా నీటివనరులను బాగుచేయుటకు కర్యాలు తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు.

కేంద్రం ఈ సంవత్సరం అక్టోబరు 14న రాష్ట్రానికి రు 58కోట్లు అడ్వాన్సు ప్రణాళిక సహాయం పరిమితివిధించి తెలిపిందని అయన తెలిపారు.

అన్ని జిల్లాలకు మంత్రులే గాకుండా రెండేసి జిల్లాలకు ఎమ్మెల్యేలను ప్రత్యేక ప్రతినిధులుగా నియమించి కమిటీలు ఏర్పాటుచేసి కరువు పనులను చురుకుగా అమలుజరుపుతున్నామని, డిశంబరు 1 నుంచి వివిధ కరువు కార్యక్రమాలు ప్రారంభించామని, ఇప్పటికి రు. 20 కోట్లు ఖర్చుచేశామని మంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి వివిధ ప్రాంతాలలో కరువు ప్రణాళిక, ప్రణాళికేతర వివిధ కార్యక్రమాలకు ప్రకటించిన రు. 108 కోట్లలో యిప్పటివరకు రు. 32 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

కరువులో తడిసిన ధాన్యం రంగుమారి, యిన బియ్యాన్ని స్వేచ్ఛా మార్కెట్‌కి అనుమతించే వద్దకికి కేంద్రం గాని, రాష్ట్రంగాని ఆలోచించలేదని మంత్రి కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆంపాటి ధర్మారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ప్రైవేటు కోడలోని 27 నియంత్రణ సమస్య ప్రకటించిన అయా జిల్లాలలో కరువు నివారణకు కరువు పనులు వినియోగించుకోవలసిందిగా అదేశాలు యిచ్చారని మంత్రి తెలిపారు.

అయా జిల్లాల నుంచి కరువు నివేదికలు తెప్పించి కరువు పరిస్థితిపై కేంద్రానికి వినతి పత్రాన్ని సమర్పించామని మంత్రి తెలిపారు.

1983-84లో కరువు సహాయానికి కేంద్రాన్ని రు 105కోట్లు అడిగితే రు 28 కోట్ల 26 లక్షలు పరిమితి విధించి విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం రు. 28 కోట్ల 18 లక్షలు ఖర్చు చేసిందని, 1984-85లో రు. 414 కోట్ల 58 లక్షలు కోరితే రు. 54 కోట్ల 49 లక్షలు పరిమితి విధించిందని, రాష్ట్ర ప్రభుత్వం రు. 53 కోట్ల 42 లక్షలు ఖర్చు చేసిందని, 1985-86లో రు. 953 కోట్లు సహాయం కోరగా రు. 63 కోట్ల 9 లక్షలు పరిమితి విధించిందని, రు. 67 కోట్ల 85 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసిందని 1986-87లో రు 375 కోట్ల 73లక్షలు కోరితే సీలింగ్ క్రింద రు 63 కోట్లు 24 లక్షలు విధించగా రు 75 కోట్ల 53 లక్షలు ఖర్చు చేసిందని మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి కరువుకుగురైన ప్రాంతాలలో పర్యటించి ప్రజలకోసం, అధికారులకోసం చర్చించి ప్రణాళిక, ప్రణాళికేతర నిధులక్రింద వివిధ కార్యక్రమాలను అమలుజరపవలసిందిగా అదేశాలు జారీచేశారని మంత్రి తెలిపారు.

బియ్యం మార్కెట్‌లో సంక్షోభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 19 :

ఓ ప్రక్క ప్రమాదాల మేరకు లేవంటూ ధర తగ్గించ్యడం. మరోవైపు స్థోపతను మించి లక్ష్యాలు నిర్ణయించడంలో ప్రభుత్వం నిర్ణయించిన మేరకు బియ్యాన్ని సరఫరా చేయడం కష్టమైపోయిందని బియ్యం మిల్లర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఖరీఫ్ సీజన్‌లో మొదట అనావృష్టి అపైన అతివృష్టి వీర్పడి అస్తవ్యస్తంగా ఉన్న పంటలో ఇప్పుడిప్పుడే బియ్యం నేరకరణలు ప్రారంభమయ్యాయి.

87-88 సంవత్సరానికి కృష్ణజిల్లాకు ఖరీఫ్, రబీల్లో కలిపి 3 లక్షల 17 వేల టన్నుల బియ్యం రెవీనూ నిర్ణయించబడింది. ఇందులో 2 లక్షల 11 వేల టన్నులు ఎస్.సి.ఐ. కి, తక్కింది రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు ఇవ్వాలని వుంది.

86-87 లో 3.30 లక్షల టన్నులు లక్ష్యంగా నిర్ణయించగా 2.75లక్షల టన్నులు మాత్రమే లెవీ ఇవ్వగలిగారు.

84.85లో 200 మిల్లులు పని చేయగా.85-86లో 181 మిల్లులు పని చేసాయని 86-87లో 151 మిల్లులు పనిచేసాయని, ఇక ఈ ఏడాది ఎన్ని పనిచేస్తాయో తెలియని స్థితి ఏర్పడిందని కృష్ణా రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీ టి. రంగారావు ఆందోళన వ్యక్తం చేసారు.

తడిసిన ధాన్యానికి రు 90-100లు కూడా ధర పలకడంలేదు. దానున్న ధాన్యానికి మద్దతు ధర రు 115లు (75 కిలోలు) కాగా రు 130లు వరకు ధర పలుకుతోంది. అయితే ఇంకా ధాన్యం దాగా రావడం మొదలుపెడితే ధర కొద్దిగా తగ్గు వుందని మిల్లర్లు భావిస్తున్నారు.

బియ్యం నిల్వలు లేకపోవటంలో అక్టోబరునుంచే అదికార్లు లెవీకోసం మిల్లులపై వత్తిడి ప్రారంభించారు.

ఇతర జిల్లాలలో పోల్చిచూస్తే కృష్ణా జిల్లా పరిస్థితి అధ్వాన్నంగా వుంటున్నదని, అంత్యంగా ఈ జిల్లా మార్కెట్ లోనికి ప్రవేశించడం, అప్పటికే ఇతర జిల్లాలవారు లెవీ పూర్తిచేసుకొని, ఎక్కువధరకు కొనడానికి సిద్ధపడుతూ వుండటంతో, కృష్ణాజిల్లా మిల్లర్లుకూడా అరేటును కొనక తప్పటం లేదని శ్రీ రంగారావు అన్నారు.

గత ఏడాది డిసెంబరు నెలాఖరుకు 50 వేల టన్నుల లెవీ ఇవ్వగా ఈ ఏడాది ఇప్పటికి 7, 8 వేల టన్నులు మించి లెవీ ఇవ్వలేదు. ఇందులో ఎఫ్. సి. ఐ. కి అందింది 17వందలటన్నులు మాత్రమే.

సీజన్ బాగాలేదనితెలిసి కూడా కేంద్ర అహార ఫ్యూరసరఫరాల సంస్థలు ప్రమాణము సరిగా లేదంటూ కోత అధికం చేయడంలో క్వింటాలుకు రు 7-8 లు ధర తగ్గిపోతుందని, ఇదివరకు సంచీధర, కూలి ధర మున్నగువాటిల్లో వ్యత్యాసం వలన మరో 4-5 రూపాయలు తగ్గిపోతున్నాయని శ్రీ రంగారావు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాణాం విషయంలో తగిన ఉత్తర్వులు చేయాలని అయన కోరారు.

మిల్లులను కరెంటు కోత నుంచి మినహాయిస్తారన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు.

పౌరసరఫరాల సంస్థ కానే బియ్యానికి గత ఏడాది క్వింటాలుకు రు 10లు ధర అదనంగా ఇవ్వగా, ఈ ఏడాది రు 9లు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

కేంద్ర సంస్థకానే బియ్యం ధరలు ముతకరకానికి రు 250-15, సైన్ రకానికి రు 256.50. సూపర్ ఫైన్ రకానికి రు 262.85.

ఖరీఫ్‌సీజన్‌లో ఫైన్‌రకం, రబీలో సూపర్‌ఫైన్, ముతక రకాలు వస్తూ వుంటాయి.

ఇలావుండగా, తడిసినధాన్యాన్ని వైస్ ఛైర్మన్ ద్వారా కొనుగోలుచేస్తామని ప్రకటన జారీ అయిన వాస్తవానికి రైతులు మిల్లర్లమీదే ఆధారపడాల్సి వస్తోంది. తడిసిన ధాన్యం రు. 90-100లు ధర పలుకుతోంది.

మొదట అనావృష్టిలో ఆందోళన చెందిన జిల్లాలో పంట బాగా పండి, ఇక చేతికివచ్చే సమయం నవంబరులో వరదగా వచ్చిన దుర్వినియోగ నష్టాలు పంట దిగుబడి తగ్గిపోయింది. వాణ్యత చెప్పతగినిపోయింది.

కేంద్ర ఆహారసంస్థ, జిల్లాలో 30 కొనుగోలుకేంద్రాలను ప్రారంభించింది. అయితే వీటికి ధాన్యం రావడంలేదు. చెప్పతగినన్నది కానక, బాగా ఉన్న ధాన్యానికి బయటకు ధర పెచ్చుగా వస్తుండటం అందుకు కారణాలు.

ఉప్పుడుబియ్యం విషయంలోమాత్రం కేంద్రం కొంత రాయితీ ప్రకటించింది. సూపర్‌ఫైన్‌రకానికి అదనపుకాం(గరంలో కంటే ఒకశాతం అధికం)ఫైన్‌కామన్ రకంకు 10శాతం (గరంలో కంటే 2 శాతం)అధికం మేరకు రాయితీ ప్రకటించింది తీ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్ర భాణ్డాగారిందా కొనుగోలు చేసే ఏర్పాట్లు జరిగాయి.

స్థానికంగా గతనెలలోజరుగాదియ్యం ధరలు బాగా పెరుగుతున్నాయి. కిలో రు 3-50-4-00ల నుంచి రు 4-00 5-00లకు పెరిగాయి. స్థానికంగా అమ్మేందుకు కూడా పల్లెట్లు రాకపోవడమే కారణమని మిల్లర్లు చెబుతున్నారు. పౌర సరఫరాల సంస్థకు లెవీ ఇచ్చిన మేరకు ఎప్పటి కప్పుడు పల్లెట్లు మంజూరు చేస్తే స్థానికంగా ధరలు నిలకడగా వుంటాయన్నది వారి వాదన.



వాల్తేరు పాసింజర్‌కు ప్రమాదం

హనుమాన్ జంక్షన్, డిశంబరు 19:

విజయవాడ నుండి వాల్తేరు వెడుతున్న 471 పాసింజరు రైలు నూజివీడు రైల్వే స్టేషన్ గేటు దగ్గర పట్టాలతప్పి, రెండు లోగేలు, ఇంజను భూమిలోకి కూరుకుపోయాయి.

ఈ ప్రమాదానికి కారణం స్టేషన్ సిగ్నల్ యిచ్చిన తప్పుడు పాయింట్ తప్పు కావడమే.

ఇది గమనించిన రైలు డ్రయివరు తీ. ఎం. డి. గోపాలస్వామి బ్రేకువేసి పెద్ద ప్రమాదాన్ని తృటిలో తప్పించాడు.

ఈ ప్రమాదంలో యిద్దరు స్త్రీలు, యిద్దరు పిల్లలు స్వల్పంగా గాయపడ్డారని తెలిసింది. వారిని ఆస్పత్రిలో చేర్చారు.

ఈ ప్రమాదం పలితంగా నూజివీడు నుండి విజయవాడ, ఏలూరు, గుడివాడలకు పోయే వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

పట్టాలు తప్పిన బోగీలు, ఇంజను రెవెల్ క్రానింగ్ దగ్గర రహదారికి అడ్డంగా పడ్డాయి. వలితంగా రాకపోకలు స్థలించి వేలేవూర్లకువెళ్ళే ప్రయాణీకులు జంక్షన్‌లో నిలిచిపోయారు.

ప్రమాదానికి గురైన రైలులో విశాఖపట్నా నిలిచిపోయిన ప్రయాణీకులకు జంక్షనవసర్కిల్పించమంటే అధికారులు పట్టించుకోలేదు.

హనుమాన్ జంక్షన్ ట్రాఫిక్ పోలీసు స్థలాన్ని చేరుకున్నారు.

హనుమాన్ జంక్షన్ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ బి.జటుంబరావు, ఈ ప్రమాదం రాత్రి 8-45.గం.కు సమాచారం తెలిసిన వెంటనే ప్రమాద జరిగింది.

చీటీ డబ్బు అడిగితే వక్షోజాల కోసివేత

నరసరావుపేట, డిశంబరు 19 :

ఇవ్వవలసిన చీటీపాట డబ్బు ఇవ్వమని అడిగిన ఒక స్త్రీ వక్షోజాలను ఇద్దరుకోసి గాయపరచిన దారుణ సంఘటన ఇక్కడ జరిగింది.

ఈ సంఘటనకు సంబంధం వున్న ఏడుగురు నేరస్తులను నరసరావుపేట పోలీసులు నిర్బందంలోకి తీసుకొన్నారు.

స్థానిక గుంటపేలో చీటీ వ్యాపారం చేసే శ్రీమతి జిలాని బేగం (32) కు నిందితులు చీటీ డబ్బులు దాకీ వుండగా ఆమె పదే పదే తెల్లించమని నిందితులను వత్తిడి చేసింది.

దానిపై ఆగ్రహం చెందిన చీటీ దారులు సహాయకులతో ఆమెపై దాడి చేసి ఇద్దరులో వక్షోజాలను కోసివేసినట్లు స్థానిక ఎస్. ఐ. శ్రీ ఏసురత్నం తెలిపాడు.

కె. హరి, ఎం. నాగులు, ఎం. దుర్గమ్మ, డి. అంజమ్మ, ఎం. సరస్వతి, కె. భవాని కీను మొదలైనవారిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. (వి)

విజయవాడలో పెద్ద చోరీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 19 :

ఇక్కడ దుర్గా అగ్రహారంలో నివసించేమోలు సత్యనారాయణ అనే వారింట దాదాపు రు 20వేల విలువైన వి.సి.పి. ఆడుకాసుల బంగారం నగలు, కిలో వెండి వస్తువులు బట్టలు చోరీ అయ్యాయి.

ఆ కుటుంబం నాలుగు రోజుల క్రితం పొడుగూరికి పెళ్ళికి వెళ్ళగా ఇంటి యజమాని ఆ పోర్షన్ తలుపుకు, తెరచి వుండటంచూసి వాళ్ళు వచ్చి ఉంటారని భావించారని లేదా ఆ తడుపాత కూడా అలాగే ఇంటి తలుపులు తెరచి వుండటం చూసి అనుమానంవచ్చి లోపలకుపోయి చూడగా దొంగతనం విషయం బయటపడిందని. అదైన పోలీసులకు ఫిర్యాదు చేసారని తెలిసింది.

ఇక్కడ దుర్గాగ్రహారంకు చెందిన వెంకట రమణ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోనికి తీసుకొని, రు 4 వేల విలువైన మూడు వి.సి.పి.ల ఒకటేప్ రికార్డరును 40 క్యాసెట్లువగయిరా స్వాధీనం చేసుకొన్నారు. సి. సి. ఎస్. ఇన్స్పెక్టరు శ్రీ కొండలరావు ఈ దాడి చేసారు.

7మంది అరెస్టు

పటమట్లలో ఇసుబజార్లలోదాడులుజరిపి నట్లువున్నపంపటనలలోదోషులుగా ఆరోపించబడ్డ షేక్ వన్నేబలి, షేక్ వళి, షేక్ మౌలాలిషేక్ సుదాని, షేక్ రహమాన్, ప్రసాదరమణఅనే వ్యక్తులను నరసరావుపేటపోలీసులు నిన్న అరెస్టుచేశారు.

ప్రకాష్‌నగర్‌కు చెందిన సి. రమేష్ బాబు, కె. పూర్ణచంద్రరావు, ఎం. శ్రీనివాసరావు, ఎం. వెంకటరావు అను వారలపై నిందితులు దాడిచేశారు.

భారతీయ శిక్షాస్మృతి 407 సెక్షన్ క్రింద కేసు నమోదు చేసినట్లు నరసరావుపేట పోలీసులు తెలిపారు. (వి)

భూసేకరణ ప్రకటన

ఆర్.సి. నెం. డబ్ల్యు2/6836/87 తేదీ : 23-11-87

సమూనా - 2ఏ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన ప్రకాశంజిల్లా కురిచేడు మండలం కల్లూరు గ్రామములోఉన్న భూమి ప్రకాశం కార్యాలకు అంటే బలహీన వర్గములకు ఇంటిస్థలముం నిమిత్తము అవసరమైనట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున భూసేకరణ (సవరణ చట్టము) 1923లో 38 చట్టము ద్వారా సవరించిన విధంగా వుంటి 1894 భూసేకరణ చట్టంలోని 4 వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తము యిందుమూలముగా నోటీసు యివ్వడమైనది. ప్రకాశంజిల్లా కలెక్టరుగారి చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగపువ్వారా లభ్యమైన అధికారులను వినియోగించేందుకు మండల రెవిన్యూ అధికారి కురిచేడు అయన సిబ్బందికి, పనివారికి యిందుమూలముగా అధికారమిస్తున్నాడు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద ప్రకాశంజిల్లా కలెక్టరుగారు మండల రెవిన్యూ అఫీసర్‌ను, ఆ చట్టములోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు యిందుమూలముగా నియమిస్తున్నాడు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలం : కురిచేడు గ్రామం : కల్లూరు

సర్వే నెం.	తరగతి	విస్తీర్ణము	పట్టాదారు/ అనుభవదారు	సాగుభూమి లేక బంజరు
36/3ఎ	న.పుంజ	0-36	పట్టాదారులు : నక్కా చినకొండయ్య తండ్రి కోటయ్య నక్కా పెదకొండయ్య తండ్రి కోటయ్య అనుభవదారులు : నక్కా చినకొండయ్య తండ్రి కోటయ్య నక్కా పెదకొండయ్య తండ్రి కోటయ్య	
36/4	బి	0-80	పట్టాదారులు : వల్లెపు రామయ్య తండ్రి దాసయ్య నక్కా కోటయ్య తండ్రి చినకొండయ్య అనుభవదారులు : వల్లెపు రామయ్య తండ్రి దాసయ్య నక్కా కోటయ్య తండ్రి చినకొండయ్య	
36/5ఎ	బి	1-17	పట్టాదారులు : నక్కా సుబ్బయ్య తండ్రి లింగయ్య అనుభవదారులు : మూరేబోయిన వెంకయ్య తండ్రి ఆదెయ్య మూరేబోయిన గురవయ్య తండ్రి ఆదెయ్య	
మొత్తం :		2-33		

(సం.) ఎన్. జయప్రకాష్‌నారాయణ్,
జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు,
ప్రకాశంజిల్లా ఒంగోలు.

పైరుకు పూర్తి పోషకం – తక్కువ ధరలో అధిక భాస్వరం

గోదావరి డి.ఎ.పి. మాత్రమే ఇస్తుంది



1 కిలో నత్రజని ఖరీదు = రు. 5-11	1 కిలో నత్రజని ఖరీదు = రు. 5-11	1 కిలో నత్రజని ఖరీదు = రు. 5-11
1 కిలో భాస్వరం ఖరీదు = రు. 5-83	1 కిలో భాస్వరం ఖరీదు = రు. 7-75	1 కిలో భాస్వరం ఖరీదు = రు. 7-89

ఎరువు విలువ బస్తా బరువులో కాదు. దానిలోని పోషక పదార్థాల మీద ఆధారపడి ఉంటుంది. అందుకే ఈ విలువను తెలుసుకున్న రైతులు ఎప్పుడూ అవసరమైన పోషకాలు ఎక్కువగా ఉన్న ఎరువునే ఎన్నుకుంటారు.

వ్యవసాయ నిపుణుల పరిశోధనా ఫలితాల ఆధారంగా మన భూములకు భాస్వరం ఎంతో అవసరం అని నిర్ధారణ అయ్యింది. ఎరువులనుంటే భాస్వరం మొక్కల వ్రేళ్ళను బలంగా వృద్ధి పొందిస్తుంది. పూతను ప్రోత్సహిస్తుంది, పంట దిగుబడిని పెంచుతుంది. అందుకే మెట్ట పైర్లకు దుక్కిలోనూ, మాగాణి పైర్లకు చమ్ములోనూ వెయ్యటానికి అనువైన కాంప్లెక్స్ ఎరువులో భాస్వరం అధికంగా ఉండాలి. కాంప్లెక్స్ ఎరువులన్నింటిలోకి ఒక్క గోదావరి డి.ఎ.పి.లో మాత్రమే అత్యధికంగా 46 శాతం భాస్వరం, తగినంతగా 18 శాతం నత్రజని వున్నాయి. అందుకే రైతులు **గోదావరి డి.ఎ.పి.ని పైరు వేసే సమయంలో వాడటానికి అత్యుత్తమమైన కాంప్లెక్స్ ఎరువుగా పరిగణిస్తారు.**

ఎరువు ధర పోషక పదార్థాల పరిమాణం మీద ఆధారపడి వుంటుంది. అత్యధిక పోషకాలు కలిగిన గోదావరి డి.ఎ.పి. మీరు పెట్టించిన డబ్బుకు మించిన విలువను సమకూర్చుతుంది. **ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నింటికంటే గోదావరి డి.ఎ.పి.లోనే అత్యధిక భాస్వరం అతితక్కువ ధరకు లభిస్తోంది.** అందుకే ముందుచూపు గల రైతులు ముందుగా గోదావరి డి.ఎ.పి.నే అడుగుతారు, వాడుతారు..

"గంగి గోవు పాలు గరిటెడైనను చాలు" అని మన పెద్దలు చెప్పినట్లు, పట్టెడు గోదావరి డి.ఎ.పి.తో పుట్టెడు పంట పండుతుంది. గంపల్లో గోదావరి డి.ఎ.పి.ని వాడితే ధాన్యంతో మీ గరిసెలు నిండుతాయి.

మీరు తక్కువ వ్యయంతో ఎక్కువఫలసాయం పొందాలంటే గోదావరి డి.ఎ.పి.నే వాడండి.

గోదావరి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్
GFC
50, సెబాస్టియన్ రోడ్, సికింద్రాబాద్ - 500 003.

ముందు చూపు గల రైతులు ముందుగా వాడే ఎరువు గోదావరి డి.ఎ.పి.

Sobhagya-H/GFC

ఆర్థిక సంక్షోభంలో ఐక్యరాజ్యసమితి

"ఐక్యరాజ్యసమితి ఒక అంతర్జాతీయ పాఠశాల. నిజం చెప్పాలంటే అంతకన్నా దాని విలువ అధికం. అంతర్జాతీయ ప్రణాళికలను అచరణలో పెట్టి విశ్వంలోని ప్రతివ్యక్తి జైనందిన జీవితాన్ని ప్రభావితం చేయగల సంస్థా శ్రీమతి మేరియన్ మోరీ అన్న మాటలివి. అమెరికాలో ప్రఖ్యాత సంపాదకురాలిగా శ్రీమతి మోరీ చిరపరిచితురాలు.

అయితే ఇటీవలి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జేవియర్ పెరెజ్‌డీ కూలర్ సంస్థ సిబ్బంది సమావేశంలో ఉపన్యసిస్తూ "సమితి ఆర్థిక పరిస్థితి దాగా క్షీణించిందని, కనీసం సిబ్బంది నెలసరి జీతభత్యాలు చెల్లించడానికి సయితం వెదుకులాడే పరిస్థితి ఏర్పడిందని" విచారం వెలిబుచ్చాడు.

సమితిలోఆర్థిక దుస్థితివల్ల ప్రపంచం మొత్తం మీద సుమారు 14వేల మంది ఉద్యోగస్తులు కుటుంబాలు జీతాలు అందుకోలేనిస్థితి ఏర్పడుతుంది. సమితికి సభ్య దేశాలు(మొత్తం 159) నుంచి సుమారు 456 మిలియన్ డాలర్ల మొత్తం రావలసిన బాకీగా అందవ వేయడం జరిగింది. ఇందులో అమెరికాది ప్రధాన పాత్ర(342.8 మిలియన్‌డాలర్లు)... 159 సభ్యదేశాలలో 47 దేశాలు మాత్రమే ప్రతి సంవత్సరం తమ సభ్యత్వ రుసుము సక్రమంగా చెల్లిస్తున్నాయి. ఈ ఏడాదిలో 1987 రుసుము చేర్చకపోవడం గమనించతగ్గ విషయం.

ఇది యిలాగుండగా సోవియట్ యూనియన్ తమ బకాయిలను (దాదాపు 225 మిలియన్ డాలర్లు) వెంటనే చెల్లిస్తామని నిర్ణయించుకున్నది. రాబోయే సంవత్సరాలలో రష్యా ఐక్యరాజ్యసమితి శాంతిసేన కార్యక్రమాలపై నిరుత్సాహ ధోరణిని చూపుతుండేది. వర్ధమాన దేశాలు "ప్రాసాగాండా"కు ఉపయోగపడే రీతిలో శాంతిసేనను ఉపయోగిస్తున్నారని రష్యా అనేక పర్యాయాలు ఆరోపించిందికూడా.

గత అక్టోబరునెలలో సమితి ప్రధాన కార్యదర్శి అమెరికా అధ్యక్షుడు శ్రీ రోనాల్డ్ రీగన్‌కు వ్రాసిన లేఖలో "అమెరికా క్రమక అర్థికంగా సమితికి సహాయం చేయకపోతే, సమితి దివాళాతీసే పరిస్థితికి దోహదం చేసినట్లే కాగలదని" హెచ్చరించడం జరిగింది.

రీగన్ నాయకత్వంలో అమెరికా అర్థసహాయ విధానాలు పేడుగావున్నాయి. తమ దేశం "అర్థిక సహాయం" పేరుతో సమితిలో పూర్వపు కీలక స్థానాన్ని తిరిగిసంపాదించాలని కంకణం కట్టుకున్నట్లు కానవస్తున్నది. ఇటీవల కాలంలో తృతీయ ప్రపంచ దేశాలు (ముఖ్యంగా ఆసియరాజ్యాలు) సమితి సాధారణ సభలో బలమైన వర్గంగా అవతరించడం జరిగింది. రష్యా గోర్బచేవ్ అధ్యక్షత్వాన నిరాయుధీకరణ సమస్య పట్లగాని, ప్రపంచ దేశాల మధ్య వర్తక, వాణిజ్య సంబంధాలలో గాని ఆసక్తి చూపుతున్నది. దీనివలన రష్యా అభివృద్ధి చెందుతున్న దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పుకొని తమ పలుకుబడి పరోక్షంగా పెంచుకొనగలుగుతున్నది.

అర్థిక బలహీనత దృష్ట్యా సమితి కార్యకలాపాలు తుంటువడితే అంతకన్న రోదనీయమైన విషయంవుండదు. ఎందుకంటే "రాజకీయ సహకార-విశ్వశాంతి"కై అవతరించిన ఐక్యరాజ్య సమితి యీనాడు ప్రజల అర్థిక, ఆరోగ్య పురోగతికి ఎన్నోవిధాలుగా తోడ్పడుతున్నది.

ఈనాడు ఐక్యరాజ్య సమితిలో అర్థికవేత్తలు, సంపాదకులు, వ్యాయవాదులు, లైబ్రేరియన్లు, అనువాదకులు, కాష్టువేత్తలు- ఒకరేమిటి- అనేకమంది విన్నదేశాలకు చెందిన విభిన్న మనస్తత్వాలు కలిగిన కొన్ని వందలమంది పనిచేస్తున్నారు. వీరంతా విశ్వమానవ సౌభ్రాతృత్వం... విశ్వమానవాళి శాంతి, సుఖాలతో మనుగడ సాగించడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడం.

అన్ని ముఖ్యనగరాలలో ఐక్యరాజ్య సమితి కార్యాలయాలు పనిచేస్తున్నాయి. దేశదేశాల మధ్య సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడానికి సమితి తోడ్పడుతూ దేశాల పురోగతికి తోడ్పడుతున్నది. ప్రపంచఆరోగ్యసంస్థ ప్రపంచ బాలబాలికల అర్థికనిధి ("యూనిసెఫ్") విద్య, శాస్త్రీయ, సాంస్కృతికసంస్థ (యునెస్కో) ప్రపంచబ్యాంక్, ప్రపంచ అర్థికనిధి, ప్రపంచ తపాలా యూనియన్, వాతావరణసంస్థ ...ఎన్నో ... ఇంకెన్నో సంస్థలు సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. మనకు తెలియకుండానే మనవైనందిన జీవితంలో యీ సంస్థలు పాలుపంచుకుంటున్నాయి.

ఇటీవల జరిగిన "యునెస్కో" డైరెక్టరు వరకికి అమెరికా, యితర పశ్చిమదేశాలు పనిలో వున్న శ్రీ ఎమ్ బాగాని కాదని, స్పెయిన్‌కు చెందిన మేయర్ బరగోజాని సమర్థించాయి. అది నుంచి రష్యా, మిత్రదేశాలు "బాగాని సమర్థించడం జరిగింది. అయితే చివరి క్షణంలో సంక్షోభాన్ని నివారించడానికి రష్యా "బాగా"కి తమ మద్దతు ఉపసంహరించుకున్నది. ఈ సంఘటన రష్యా ఐక్యరాజ్యసమితి ప్రధానాంగాలు, సంస్థలు సుస్థిరంగా పనిచేసేందుకు దోహదం చేస్తున్నదనడానికి ఉదాహరణ.

ఇటీవలనే ఇరాన్, ఇరాక్‌ల మధ్య గత ఎనిమిది సంవత్సరాలుగా జరుగుతున్న యుద్ధాన్ని ముగింప చేయడానికి భద్రతామండలి ఒక ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది.

గత నాలుగు దశాబ్దాల ఐక్యరాజ్య సమితి చరిత్రను పరిశీలించినట్లయితే సంక్షోభాల నివారణలో సమితి ఎంతగా కృషిచేసిందో అవగతమవుతుంది. రాజకీయ సమస్యలను పరిష్కరించడంలో అంతగా కృతకృత్యురాలుకాలేకపోయినా, అనేక సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలలో చేయూతనందించి సభ్యదేశాల ప్రగతికి తోడ్పడింది.

1961లో సమితి సాధారణసభను వుద్దేశించి భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ "మనంబలీ పరిధిగలిగిన ప్రపంచంలో నడుస్తున్నాం! అయినా ప్రపంచం ముందుకు సాగిపోతూనే వుంటుంది. కారణం దేశదేశాలమధ్య, వ్యక్తుల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యం-సహకారం అనేక దేశాలు తమ మధ్య పరిహరించ్చు వివాదాలున్నా వర్తక వ్యాపారాలు సాగిస్తున్నాయి. దీనికి కారణం ఏదేశమువారో దేశంపై ఆధారపడకుండా మనుగడ సాగించలేదు... ఐక్యరాజ్యసమితి బలమైన, సుస్థిరమైన అంతర్జాతీయ వేదికగా అవతరించడానికిదే కారణం... అమెరికా గాని, మరే యితరదేశం గాని అర్థిక వనరుల సహకార నిరాకరణకు పూనుకుంటే వాటి ప్రతిస్పందనే భరంగకరం..." అన్న మాటలు గుర్తుపెట్టుకోదగ్గవి.

-చిలకమర్రి సత్యనారాయణ

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

శివసేన విజయం

బొంబాయి ఎల్లప్పార్లె శాసనసభా స్థానం ఎన్నికలో చివరికి శివసేన అభ్యర్థి శ్రీ రమేష్ ప్రభూయే గెలిచారు. పోటీలో కాంగ్రెసు-ఐ, జనతా, శివసేన పార్టీలు మూడూ పాల్గొన్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శంకరరావు చవాన్‌కి ఈ ఎన్నిక ఒక అతిముఖ్యమయిన విషమంగా పరిణమించింది. ఆయన తమ అభ్యర్థికోసం బాగా పనిచేశారు కాని అపజయాన్ని చవిచూశారు. కొంతకాలంగా ఆయనకీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదా పాటిల్‌కీ పడటంలేదు. ఎన్నికలో శ్రీ పాటిల్ తమపార్టీ అభ్యర్థికోసం బాగా పనిచెయ్యలేదన్న ఆరోపణ వినపడటమే కాకుండా ఆయన ఎన్నిక ఫలితాలనిబట్టి శ్రీ చవాన్ రాజీనామా చెయ్యాలని కోరడం కూడా గమనించదగిన విషయం అని కొందరు వ్యాఖ్యాతలు అంటున్నారు. కాంగ్రెసు-ఐ అభ్యర్థి శ్రీ కుంటేకి తమపార్టీ స్థానికవర్గాల నుంచి సయితం తగిన మద్దతు లభించలేదుట. పడిన వోటుల శాతం తక్కువగా ఉండటం కొందరిని తమవోటు చెయ్యకుండా ఇతరులు బెదిరించి ఆపారనటానికి నిదర్శనం అని వాదించబడుతోంది.

జనతాపార్టీ అభ్యర్థి శ్రీ ప్రాణలాల్ వోరాకి భారతీయ జనతాపార్టీ బాసట లభించగలదని ముందు ప్రకటించబడింది కాని చివరికి భా. జ. పా. వారు శ్రీ ప్రభూ గెలుపుకే పనిచేశారని చెప్పబడుతోంది. ఈసందర్భంలో శివసేన చరిత్రని కొంచెం గుర్తుచేసుకోవటంలో తప్పులేదు. దీని నాయకుడు శ్రీ బాల్ ఠాక్రే తమ సైనికులు మార్చటంలో ప్రసిద్ధి పొందినవారే కారు బొంబాయిలో దక్షిణాదివారు ఉండకుండా తరిమివెయ్యాలని వాదించేవారు. ఇటీవల కొంతకాలంగా శివసేన హైందవాభిమానాన్ని అత్యధికంగా ప్రకటించి మహారాష్ట్రలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం పలుకుబడినీ తగ్గించివేస్తోందన్న అభిప్రాయాలు వెలువడ్డాయి. రా. స్వ. సే. సం. ఎక్కువగా బ్రాహ్మణ నాయకత్వంకల సంస్థగా పరిగణించబడితే శివసేన బ్రాహ్మణ వ్యతిరేకతని ప్రదర్శించిన సంస్థగా గుర్తించబడింది. పోయిన లోకసభ ఎన్నికలలో ప్రముఖ న్యాయవాది శ్రీ రామ్‌జఠమలానీకి శివసేన మద్దతు లభించింది కాని ఆయన ఒక సినిమానటుడిచేత ఓడించబడ్డారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత మాట్లాడుతూ శ్రీ జఠమలానీ తమకి శివసేన మద్దతు ఉండటంవలన తాము అపజయం పొందిఉంటే అది అంతేలని ఉరుకుంటామని అన్నారు.

జనతాపార్టీ ఒక కాంగ్రెసు చీలిక రాజకీయ పక్షమే కనుక మొత్తంమీద కాంగ్రెసు అభిమానంకలవారి వోట్లు చీలి శివసేన గెలవగలిగినదన్న వ్యాఖ్యని తోసిపుచ్చటానికీలేదు. ఇదంతా కాంగ్రెసు-ఐ పార్టీలోపలి కొట్లాటలవలన జరిగినదని కొందరు అంటున్నారు. ఇది కొత్తవిషయం ఏమీ కాదు. అంతఃకలహాలు ఒక్క కాంగ్రెసు-ఐకే పరిమితం అయి లేవని కూడా ఈ తరుణంలో జ్ఞాపకం చేసుకోవచ్చు.

శ్రీ రోహ్ గెలుపు

దక్షిణకొరియా అధ్యక్షపదవికి మొదటిసారిగా నేరుగా జరిగిన ఎన్నికలో శ్రీ రోహ్‌టాయెవూ గెలిచారు. ఈయనని ఇటువంటి ఎన్నికలేకుండా అధ్యక్షునిగా చెయ్యటానికి ఆయనకి ముందు అధ్యక్షుడి పదవిని ఆక్రమించిన శ్రీ యన్ డూహువాన్ ప్రయత్నించారు కాని అలజడులు రావటంతో తమ యత్నాన్ని మానుకుని ఎన్నికలు జరిపించారు.

శ్రీ రోహ్‌కి వ్యతిరేకంగా ముగ్గురు "కిమ్"లు పోటీ చేశారు. వీరిలో ముఖ్యమయినవారు శ్రీ కిమ్ డాయెజుంగ్. ఈయనని అధికారంలో ఉన్నవారు కొంతకాలంగా అన్ని విధాలుగానూ నిర్బంధంద్వారా, మరణదండ విధింపు బెదిరింపులద్వారా- హింసపెడుతూ వచ్చారు. 1971 నుంచి ఆయన అధ్యక్షపదవికి పోటీ చేస్తూనే ఉన్నారు. శ్రీ కిమ్‌డాయెజుంగ్ ఒక ఆదర్శవాదిగా, మొత్తంమీద వామపక్షంగా మొగ్గుచూపే వారుగా పేరుపొందారు. ఈయన కొంతకాలంకింద కొరియా పునరేకీకరణ ప్రజాస్వామ్య పార్టీ నుంచి విడిపోయి స్వంతంగా శాంతి ప్రజాస్వామ్యం పార్టీ ఒకదానిని నెలకొల్పుకున్నారు. ఈ పరిణామంవలన ప్రతిపక్షాలబలం చీలిందన్న విమర్శలో నిజం లేకపోలేదు.

శ్రీ కిమ్ యోంగ్ సామ్ కూడా గత ముప్పయిసంవత్సరాలుగా నిరంకుశాధికారాన్ని వ్యతిరేకిస్తూ వచ్చినవారే. ఆయన పునరేకీకరణ ప్రజాస్వామ్య పార్టీ అభ్యర్థి. ఉగ్రవాది కాదన్న పేరు తెచ్చుకున్నారు.

మూడవ "కిమ్" శ్రీ కిమ్‌జోంగ్ పిల్. ఒకప్పుడు శ్రీ పార్క్‌చుంగ్‌హీ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా పనిచేసినవారే. ఈయన గూఢచారి సంస్థని ఒకదానిని స్థాపించి చెడ్డపేరు తెచ్చుకున్నాడు.

దక్షిణ కొరియా జపాన్‌లాగే అతివేగంగా అభివృద్ధి చెందుతూ వచ్చినదేశం. త్వరలో పాశ్చాత్యదేశాల స్థాయిని అందుకోగలిగిన దేశంగా పరిగణించబడుతోంది. అయితే, ఇక్కడ వ్యక్తిస్వాతంత్ర్యాలు మాత్రం అంతగా అభివృద్ధి కావటంలేదు. ఇటీవలికాలంలో నిరంకుశ ప్రభుత్వాలకి వ్యతిరేకంగా ఉద్యమాలు రావటం శుభసూచకం అనుకుంటే శ్రీ రోహ్ టాయెవూ విజయం నిరాశాజనకంగా ఉంటోంది. ప్రతిపక్షాల చీలికలుకూడా ఈయన గెలుపుకి తోడ్పడిఉండాలి. స్పెయిన్, పోర్చుగల్ దేశాలలోవలెనే దక్షిణకొరియాలో కూడా వ్యక్తి స్వేచ్ఛ చివరికి పునరుద్ధరించబడితే ఆసియా ప్రాంతానికి మంచిదని అంగీకరించాలి. శ్రీ రోహ్‌టాయెవ్లూ విజయం కొత్త అలజడులకి దారితియ్యకలదని కొందరు అనుకుంటున్నారు.



నిత్యభారతం

నేరాల నమ్రాట్ నట్వర్‌లాల్
నేడు దొరికారు పట్టవగల్
నేరకపోయి చిక్కారట
నేడో రేపో తప్పించుకోగలరట!

వీడువదుల ముదినగ్గని
వింతకాలానికి పట్టుకొన్నారు
వీక్షణాన తప్పించుకుంటారోనని
ఎంతగా భయపడుతున్నారు!

నా తెలివితేటల్ని
నాదేశం ఉపయోగించి ఉంటే
దరిద్రం ఉండేదాని ప్రశ్నిస్తున్నారు
దగాదోపిడీ జరిగేదా అంటున్నారు!

- శ్రీరమేశ్

సూచన ప్రభావం ఎలావుంటుందో మరి!

పార్లమెంటరీ వ్యవహారాలను చూచే కేంద్రమంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ ఇటీవల ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి ఆవసరమైన సలహా ఒకటి ఇచ్చి లేనిపోని గొడవను కొనితెచ్చుకున్నారట.

శ్రీ రాజీవ్‌గాంధీ పార్లమెంట్ సభ్యులనుంచి విశ్వాసాన్ని పొందితే హుందాగా ఉంటుందని కాంగ్రెస్(ఐ) పార్టీ సభ్యుల ప్రత్యేక సమావేశంలో శ్రీ భగత్ సూచించారట. ఈసూచన శ్రీ రాజీవ్‌గాంధీకి ఎంతమాత్రమూ రుచించకపోగా శ్రీ భగత్‌పట్ల తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తపరచడానికి దోహదపడిందట!

శ్రీ భగత్ సూచన విన్నవెంటనే కాంగ్రెస్ (ఐ) సభ్యులు ఎవరూ మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారట. శ్రీ రాజీవ్ గాంధీయే కలుగజేసుకొని విశ్వాసాన్ని పొందవలసిన అవసరం ఇప్పుడు ఏమొచ్చిందని అడుగుతూ ప్రతిపక్షాల వారుకూడా ఈ విషయాన్ని గురించి ప్రస్తావించనప్పుడు మనం ముచ్చటించుకోవలసిన అవసరం ఏముంది అని అన్నారట.

మరోమాట మాట్లాడలేని స్థితిలో శ్రీ భగత్ ఉండిపోయారట. ఆయన సూచన ప్రభావం ముందు ముందుగా ఆయనకే కనిపిస్తుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారట.

-వంశీకృష్ణ

కైలీరియల్ హిందోళ

కె.కె. రఘునందన

(గత సంచిక తరువాయి)

16 "లేదు రంగనాథుడు నేను బాధపడింది. జీవితంలో వాస్తవమైన వ్యథ ఒక యువైనదేవస్థురాలక్రికం అనుభవించాడు. నా జీవిత భాగస్వామి అనుభవిస్తున్న రంధపుకోత చూడలేక... దాని సహించలేక- సహించినా ఏమి చేయగలని నిస్సహాయురలో... చిన్నగా పిలి అడిన వింతాటలలో కిలిపోతూ!... కథ... ఆరోజులు కలుచుకుంటే ఎంతటి విషాదాన్ని దరిపిస్తున్నాయో... దండ్రం .. నా కథ విను... గత జన్మలో ఏ పాపం చేశాడో ఈ జన్మలో ఈ నరకం అనుభవించవలసి వచ్చింది .. మీకేం అర్థమైపోతున్నాయి, గొప్పవం ఉందని నీవు అనుకోవచ్చు .. కానీ నీనెదుట ఎంతటి హృదయవిదారకమైన సంఘటనలున్నాయో నీకు తెలీదు...

హిందోళ పనిపిల్ల... రెండు సంవత్సరాలు... మా దాంపత్యజీవితం హిందోళ పుట్టకతో సార్థకమైందని చాలా అనుకుంటాం... నా భార్య వసంత నేనంటే ప్రాణంపెట్టేది. మా సంసారంలో ఏ అలుపరికలుకు తావుండేది కాదు. మా సంసారం నావ హాయిగా సాగిపోతుంటే చూడ్డం ఓర్వలేని దేవుడు తన శూన్యత్వంతో వసంత జీవితాన్ని బరిగొన్నాడు... ఎవరికోసం కాని దాని జబ్బుని కనంతలో ప్రవేశపెట్టాడు. ఒకసారి మేమిద్దరం నినిమాకెళ్ళాం... హిందోళను మా అత్తగార్కి అప్పగించాం... నినిమా అయ్యేదాకా సర్దాగానే గడిపాం... తర్వాత టిక్ ఎక్కాం... అప్పుడే ఒంట్లో నంతగా ఉందని చెప్పింది వసంత. మామూలుగా సరాం బంహీనతనే మొదట అనుకున్నాను. మర్నాడు జ్వరం వచ్చింది. ఏవో మాత్రలు వేసుకుంది... అర్రాత్రే నోటివెంట రక్తంవారింది... దాంతోపాటుదాకా కక్కుకుంది. మా అత్తగారికి విషయం తెలిస్తే దెబ్బతిన్నారని చెబుదామన్నవ్వలేదు .. నా కళ్ళంట నీళ్ళొచ్చాయి. దాంతో మరి నీరసంగా అయిపోతోందని చెప్పింది వసంత. మర్నాడు నేను డాక్టర్నిపిలిచి చూపించాను... అయన వసంతని పూర్తిగా పరీక్షించాక... ఎక్కువలేకుండా పుంటుందని... బ్లడ్ టెస్ట్ చేయవలసి వుంటుందని చెప్పారు. అలాగే చేయించాం. మర్నాడు రోగనిర్ధారణ గురించి తెలియపరిస్తామన్నాడు. ఆ రాత్రంతా నాకు కంటిమీద కునుకులేదు.. వసంతమీద ఎనలేని జాలి పెల్లుబలా దుమ్మికింది. ఉదయం అవటంతోనే హాస్పిటల్ వెళ్ళాను. రిపోర్ట్స్ యిస్తూ నావైపు జాలిగాచూసాడా డాక్టర్! "ఏమైందని" అడిగాను. ప్రపంచంలో అన్నింటికీ మందులున్నాయి కాని.." అని ఆపేసాడు... నాలో దుఃఖం కట్టలు త్రెంచుకోవడాన్కి సిద్ధంగా ఉంది. "రిపోర్ట్సు చదవండి" అని చెప్పాడు.

వణుకుతున్న చేతుల్తో పట్టుకుని చదివాను. అంతే వేయిచోల్టుల విద్యుద్ఘాతం తగిలినవాడిలా అయిపోయాను. నా వాసంతికి "లుకేమియా" అని... యింక ఎంతోకాలం బ్రతకదని చెలిసి క్షణక్షణం కృంగిపోసాగాను. అత్తగారికి తెలిస్తే వస్తుతకి ఈ విషయం తెలిసిపోవటం వాయుమని చెప్పకుండా దాచాను. "నాకేమైందని" వసంత అడిగితే "స్లిప్ అఫ్ ద్టంగ్" అయింది పర్వాలేదని కల్లబొల్లి చెప్పాను. కాని రోజులు గడుస్తున్నకొద్దీ వసంతను దినేయసాగింది క్యాన్సర్ క్రిమి. ఎప్పటికప్పుడు బ్లడ్‌కౌంట్స్ తీయించటం- దాన్నిబట్టి మాత్రలు వాడించటం చేసేవాడ్ని. కాని అలా ఎంతకాలమో సాగలేదు... ఒకరోజు విపరీతమైన నీరసం క్రమ్మేసిందని చెనితే... డాక్టరుని పిలిచాను... ఆమెకు చివరి ఘడియలు సమీపించాయని చెప్పని చివరాకు డాక్టర్... బొంబాయి టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో డాయిన్‌చేస్తే అవడిగాను. యింకా అకొడ్డీ, డబ్బు వృధాపన్న ప్రతకటం వుండదని. బోమ్బేలో బయాప్సీసు పేషంట్ బతుకులేదని చెప్పేని వెళ్ళిపోయాడు. అప్పుడు అత్తగారితో మరి చెప్పకుండా వుండలేకపోయాను... అనిన బోరుమని ఏడ్చింది... నా కళ్ళల్లోకి వసంత దీనంగాచూస్తూ మృత్యువుకి చేరువకావటానికి క్షణాలు లెక్కబెడుతుంటే ఆ దృశ్యం నరకాలినరకం. చివరికి ఒక దురదృష్టసమయాన విపరీతంగా ఆయాసపడ్డా చనిపోయింది... తల్లిలేని హిందోళను చూస్తే గుండె తరుక్కుపోయింది బాబూ! ఇలాంటి జీవితం వగవాడికూడా ఎదురవకూడదు." అన్నాడు భైరవనాయుడు.

ఆయన కళ్ళంట అశ్రువులు ధారాపాతంగా వర్షించసాగాయి.

చంద్రం మనసు ఆయన మాటలకు బాధాయుతమైంది. "చంద్రం! నీ హృదయం ధారపడిందేమో నా కథ విన్నాక!... అందుకే బాబూ! నాకు హిందోళంటే అంత ప్రీతి... అడపిల్లకు చేయవలసిన ముచ్చట్లన్నీ చేసాను. నా బంధువులెవర్నీ నేనాహ్వానించలేదు... ఎప్పుడో ఒకసారి మా అత్తగారు మాత్రం పంకరింపటాన్కి వచ్చారు. అంతే! అతర్వాత అలా అప్యాయంగా పిలిచిన అవిడకూడా చనిపోయాడు... తర్వాతనుంచీ నేనొక్కడినే ఎలాగిగడిపాను. బాబూ! యిప్పటికే చాలా అంస్యమైపోయింది... పడుకుందాం పద." అని లేచాడు.

చంద్రం వెళ్ళి తన గదిలో ప్రక్కపై మేనుపాల్చాడేగాని ఆయన చెప్పిన విషాదగాథే కళ్ళకు కట్టినట్లుగా గోచరించసాగింది. దానివల్ల రకరకాల ఆలోచనలు అస్పష్టంగా కదలాడసాగాయి.

ఎట్టకేలకు రాత్రి ఒంటిగంటదాటాక నిద్రపట్టింది.

7

చంద్రం కంటనుగా బడికి వెళ్ళేసరికి ఒక్క పిల్లరుకూడా రాలేదింకా. బడి తలుపులు తెరిచాడు. తనే రోపలున్న బెంచీ తెచ్చి మ్రోగింపాడు.

చాలాకాలానికి బడిగంట విన్న పిల్లలు బెంచీలమందు నాగస్వరం విన్న నాగుపాములా పడగెత్తుకుంటూరాసాగారు. ఆ దృశ్యం చంద్రానికి చూడముచ్చటగా అనిపించింది. వాళ్ళలో యిద్దరు పిల్లలు చంద్రం దగ్గరకు వచ్చి- "మేష్టారూ! బడి దుర్తుత్తాం అనడిగారు. తుదవమన్నాడు. మరొక యిద్దరు పిల్లల్ని పిలుచుకొని వస్తామన్నారు. వెళ్ళమన్నాడు.

(ఇంకా వుంది)

ఉత్తరకాండ

సర్గ 64

వహ్యార్థా పత్ర తిష్ఠంతి
నదారా నచ బాంధవాః
సుస్త్రీకో ధృత్యవగ్గస్తు
యత్ర తిష్ఠతి రాఘవ! 6

అక్కడ వారి భార్యలుగాని, చుట్టాలుగాని, అవశ్యకమైన పదార్థంగా నీకంత వదదుకదా! కాబట్టి వాడు సంతోషంగా ఉండేట్టు యజమాని ప్రవర్తించాలి.

అతో హ్యట్టజనాకీర్ణాం
ప్రస్థాప్య మదురాం వమాం
ఏకఏవ దసుష్టాణః
గచ్ఛత్వం ఋషిపోవనమ్ 7

నీతోవచ్చిన మహాసేనలు తగిన వసతులు కల్పించి ఒకచోట ఉంచి నువ్వు ఒక్కడవే విల్లుపూని మధువనానికి వెళ్ళు.

యదాత్వాం న ప్రజానాతి
గచ్ఛంతం యుద్ధకాంక్షిణం
లవణస్తు మహాబాహుః
తదా గచ్ఛేర శంకితమ్ 8

ఎక్కడికో ఎవడో దారిన పోతున్నాడని లవణుడు అలక్ష్యంగా చూడాలి నిన్ను. యుద్ధంకోరి వచ్చినవాడనే అనుమానం నాకికి కలగరాదు.

న తస్య మృత్యురన్యోఽస్తి
కశ్చిద్ధి పురుషర్షభ!
దర్శనం యో ఒగచ్ఛేర
నవధ్యో లవదేవ హి 9

అ దరలో అ రక్కసుణ్ణి పట్టులెట్టాలి. దానికి తప్పించి ఎదిరిస్తే వాడికి దావులేదు. - ముదాకుపిగా ఎదిరించిన వాడెంతవాడైనా లవణుని చేతి కన్ను మాయవంసీ వస్తుంది.

సహాయైస్త్వా వయాతేతు
వర్షారాత్ర ఉపాగతే
హన్యా స్త్వం లవణంసౌమ్యా!
సహాకాలో స్య దుర్మతేః 10

గ్రీష్మం వెళ్ళి వర్షాకాలం వర్షాకరాత్రివేళ అ దుర్మతిని ఎదిరించాలి. అలా అయితే నువ్వు వాణ్ణి హతమార్చగలవు.

మహర్షీణాం పురస్కృత్య
ప్రయాయ తవ సైనికాః
యదా గ్రీష్మావ శేషేణ
తతేయు ర్గాహ్నవీజలమ్ 11

నీ సైనికులు మునులంవెంట వెళ్ళి గ్రీష్మం వెళ్ళే చివరివేళలో గంగను దాటాలి.

తత్రస్థాస్త్వ బలంసర్వం
నతీతేరే సమాహితః
అగ్రతో దనుషా పార్థం
గచ్ఛత్వం లవమువిర్మమ- 12

గంగను దాటాక నీ సేనవంతనూ గంగ ఒడ్డున ఉంచి నువ్వు ఒక్కడవూ ముందు విల్లుమాత్రమే తోడుగా వెళ్లు!

(సశేషం)

లేఖలు

ఉద్యోగులను ఆదుకోండి

అర్యా, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్‌గారు సమ్మె చేసిన తమ ప్రభుత్వ ఉద్యోగులకు సమ్మెకాలానికి జీతం ఇచ్చి సమ్మె కాలంలో311(2) (బి) క్రింద డిస్మిస్ చేసిన ఉద్యోగ నాయకులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకొని వారిపై ఉన్న కేసులను రద్దు చేసారు. కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 53 రోజులసమ్మెకాలానికి జీతం ఇచ్చి సమ్మెకాలంలో 311(2) (బి) క్రింద డిస్మిస్ చేసిన నలుగురు ఉద్యోగ సంఘం నాయకులమదయతో తిరిగి ఉద్యోగంలోకి తీసుకొని సమ్మె కాలంలో ఉద్యోగులపై ఉన్నకేసులను రద్దు చేసి అదిన్నర లక్షల ఉద్యోగులు వారి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని వారిన్యాయమైనకోర్కెలు సానుభూతితో పరిశీలించి వారిని ఆదుకోవలసినవిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

పెంట గంగు నాయుడు, బలగ. (శ్రీకాకుళం).

కల-కథ

అర్యా, 1-11-87 నాటి ఆంధ్ర పత్రిక ఆదివారం అనుబంధంలో "బ్రహ్మదేవుని వయస్సెంత" అనే రచన చదివి ఇది వ్రాస్తున్నాను. వారు ఒక చోట బ్రహ్మ చేసిన సృష్టిలో లయమవుతు గురికానివి ఇరవైనాలుగు తత్వాలు - అని పేర్కొన్నారు. ఎందుకంటే ఇవి సృష్టి సహజమైనవి కారణం కూడా చెప్పాడు. ఇవన్నీ బ్రహ్మను సృష్టించిన పరమాత్ముడు సృష్టించినవట. మరి ఈ పరమాత్ముడెవరో! ఈ రచన అంతా అసమంజసంగాను, అర్థరహితంగాను వున్నది. ఒక కథను నిజం చేయాలంటే ఇటువంటి కల్పనలు తప్పవు మరి.

బి. సుదర్శన్, 2-6-5, కివరావుపేట, ఏలూరు-534202.

శ్రీరామచంద్ర శతకం

అర్యా, శ్రీరామచంద్ర శతకం ద్వారా క్లిష్టమయిన వేదాంతపర విద్యాన్ని తేటతెనుగు సీసపద్యాలతో జనసామాన్యానికి అందరికీ అందచెయ్యటానికి పదు శతకంలో ప్రయత్నించటం జరిగింది.

శ్రీరామచంద్ర శతకం ఇష్టదైవమయిన శ్రీరామచంద్రులకి అంకితం చెయ్యబడింది.

ఈ గ్రంథం కావలసిన వారికి అతి ఉచితంగా పంపబడుతుంది. కాని పోస్టు ఖర్చుల నిమిత్తం రు. 1 (ఒక రూపాయి) ఈ క్రింది చిరునామాకు పంపాలని మనవి.

ప్రొఫెసర్ (రిటయిర్డ్) టి. వి. ఎస్.ఆర్. శాస్త్రిగారు, (ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భూవాస్తవ్య భూ విజ్ఞాన శాస్త్ర శాఖ ఆచార్యులు) గీతాంజలి, పెదవాల్తేరు, విశాఖపట్నం - 530 017.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం-పరిశోధనాలయం

5-8-599, రతన్‌మహల్, అబిడ్స్, హైదరాబాదు-500001

ప్రచురణల పట్టిక

క్రమ సంఖ్య	పుస్తకము పేరు	భాష	రచయిత	వెల
1	2	3	4	5
				రూ. పై
1)	సీతా కళ్యాణము (యక్షగాన నాటకము)	తెలుగు	శ్రీ కాహుపహారాజు	3-75
2)	శృంగార పదములు (పాటలు-పద్యములు)	తెలుగు	ప్రాచీన అజ్ఞాతకవి	4-40
3)	ఇందుమతీ వివాహము ప్రబంధము	తెలుగు	తెనాలి రామలింగకవి	4-00
4)	శ్రీ గీత గోవిందము. శ్రీ గీత శంకరము	సం॥ సంస్కృతం	జయదేవకవిప్రణీతము పంచపర్వకవి లక్ష్మీనరసింహారావు	3-75
5)	రాధాకృష్ణ విజయ నాటక్ (యక్షగాన నాటక్) దేవనాగరి లిపి	హిందీ	శ్రీ కాహుపహారాజు ప్రణీతము	3-75
6)	ఏనుగుల వీరప్పయ్యగారి జర్నల్ (క్రీడాయాత్రా చరిత్ర)	ఆంగ్లము	శ్రీ సి. సీతాపతి ఐఏఎస్ అనువాదకులు	14-00
7)	శ్రీ విరూపాక్ష-శ్రీరామ కాప్రు కావ్యములు (క్రీ.శ. 1576-1644 విజయనగర సామ్రాజ్యం అరవీటి వంశచరిత్ర	దేవనాగరి సంస్కృతం తెలుగు లిపి	— పరిశోధన విద్యార్థి కాళ్ళయ మహాధ్యక్ష డాక్టర్ వల్లిమాయి గోపాలకృష్ణయ్య (కళాప్రపూర్ణ)	50-00
8)	వైకృత చక్రము (ఆంధ్రసిద్ధాంతకౌముది)	తెలుగు	సంస్కృత వ్యాకరణ కవి విరచితం	38-00
9)	నారదీయ పురాణము	తెలుగు	అల్లాడు నరసింహ కవి ప్రణీతము	65-00
10)	కవి చింతామణి (పెద్దింటి అంతంపట్ట ప్రణీతం)	తెలుగు	పరిష్కర్త విద్వాన్ రావూరి దొరస్వామిశర్మ	25-00
11)	అక్షరక్రమ విషయ విభాగ పూర్వకమగు తెలుగు గ్రాంథప్రచురణ పట్టిక			47-00
12)	ఉదయనోదయము	తెలుగు	నారస నూరస ప్రణీతము పంగోరవ పరిష్కారములు దాసాపిని వెంకటలక్ష్మి నరసింహారావు సంపాదకీయం డా. వి. అడుగుమాటి	153-10
13)	అష్ట కుటుంబము	తెలుగు	శ్రీ వాసిరెడ్డి దుర్గా ఉదాశివేశ్వర ప్రసాద్ పరిచయకర్త డా. వి.వి. యల్. నరసింహారావు	47-00
14)	అక్షరక్రమ విషయ విభాగ పూర్వకమగు సంస్కృత లిఖిత గ్రంథముల పట్టిక (ప్రథమ సంపుటం)	తెలుగు లిపి	—	26-00
15)	కారకబ్రహ్మ రాజీయము	తెలుగు	చింతలపూడి ఎల్లనాడయ్య పరిచయ కర్త విద్వాన్ కోమటి శ్రీ అక్కిరాజు వెంకటేశ్వరశర్మ	34-00
16)	అక్షరక్రమ విషయ విభాగపూర్వకమగు ఉర్దూ గ్రాంథప్రచురణల పట్టిక	ఆంగ్లము లిపి	సంపాదకర్త శ్రీ మీర్ కరామత్ అలీ	39-00
17)	అలంకార మకరందః	సంస్కృతం తెలుగు తెలుగులిపి	రాణేపల్లి నుదీన విరచితః	33-00
18)	నవాబ్	హిందీ	శ్రీ గిరిధర్ దాస్ జీ	35-00
19)	వజ్రగిరి నరసింహ శతకము	తెలుగు	అడకనూరి లింగరావ విరచితం	17-00
	రామరాజవిజయ శతకము	తెలుగు	కొడాలంపూడి కోదండ రామకవి విరచితం	
20)	యోగవాసిష్ఠ పరిణయము	తెలుగు	కావ్యకర్త బుద్ధిపల్లి అప్పన్నశాస్త్రి కాప్రు వెంకటరామకవి	67-00
21)	దార్గకవిరాణము	తెలుగు	బహురిపామవాయక విరచితం	95-00
22)	మస్నవీ-ఇ-శర్గీ	ఉర్దూ	సంపాదకర్త అలీ అర్షద్	92-00
23)	విజ్ఞాన సరస్వతి - త్రైమాసిక పత్రిక		జనవరి 1984	25-00
24)	-డిటో-		ఏప్రియల్-జూన్ 1984	25-00
25)	-డిటో-		నవంబర్ 1985	25-00
26)	-డిటో-		ఫిబ్రవరి 1986	25-00
27)	-డిటో-		ఏప్రియల్-జూన్ 1986	25-00
28)	-డిటో-		జూలై-సెప్టెంబర్ 1986	25-00
29)	-డిటో-		అక్టోబర్-డిసెంబర్ 1986	25-00
30)	-డిటో-		జనవరి-మార్చ్ 1987	25-00
31)	-డిటో-		ఏప్రియల్-జూన్ 1987	25-00

-మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ ప్రచురణలు-

1)	కడప జిలా శాసనములు వగంబరా	45-60
2)	పతివ్రతా చరిత్రము	4-20

గమనిక : 1) పైన్నేమి పుస్తక విక్రేతలు, గ్రంథాలయ అంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం-పరిశోధనాలయం ప్రచురణలపై మమరా (డిస్కౌంటు) ఒక్క కాపీ-10 (పది శాతము) ఒక్కో ప్రతి అయిదు కాపీలు అపైన 25% (ఇరవై అయిదు శాతము)

2) విజ్ఞాన సరస్వతి త్రైమాసిక పత్రికపై డిస్కౌంటు (మినహా) ఇవ్వబడదు.

3) పై ప్రచురణలను కోనదలచిన వారు హైదరాబాద్-1, అబిడ్స్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం - పరిశోధనాలయం : ఎంచుకుని వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

తెలుగు సమాచారం : Ro. No. 3896/Adl/C2/87

శ్రీకాళహస్తి నుంచి అసెంబ్లీ ఉప ఎన్నికకు ఒక నామినేషన్ దాఖలు

తిరుపతి, డిసెంబరు 19 : శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి, రాష్ట్ర అసెంబ్లీకి జరుగవలసిన ఉప ఎన్నికకు యీ శుక్రవారం నామినేషన్ల ప్రారంభం రోజున డి. కన్నయ్య(50) అనే అభ్యర్థి తన నామినేషన్ పత్రం దాఖలు చేశాడు.

వాయల్పాడు నియోజక వర్గంలో మాత్రం నామినేషన్ ఏదీ దాఖలుకాలేదు. రెండు జిల్లా జనవరి 20 వ తేదీనే ఉప ఎన్నిక జరగవలసి వుంది.

మాజీ కాం.(ఐ) మంత్రి శ్రీ ఆమర నాథరెడ్డి హృదిలో వాయల్పాడులోనూ, తె. దే. పా. అభ్యర్థి శ్రీ మునిరామయ్య ఎన్నిక చెల్లదని హైకోర్టు. సుప్రీంకోర్టు ప్రకటించటంచేత శ్రీకాళహస్తిలోనూ భారీ ఎన్నికలు జరగవలసి వుంది.

హాకీలో నెల్లూరి విద్యార్థి అసమాన ప్రతిభ

నెల్లూరు, డిశంబరు 19 : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల నిర్వహించినహాకీ పోటీలలో నెల్లూరుకుచెందిన విక్టర్ ఇమాన్యుయల్ అద్భుతంగా ఆడి ప్రశంసాపత్రం పొందాడు. అతనికి దేశంలోని ఏ స్పోర్ట్స్ కళాశాలలోనైనా ప్రవేశాన్ని కల్పించే ఏర్పాటు చేస్తున్నామని స్పోర్ట్స్ అథారిటీ తెలియపరచింది.

స్థానిక సి.ఎ.ఎస్. పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న ఇమాన్యుయల్ రాష్ట్ర క్రీడామంత్రి ద్వారా, స్పోర్ట్స్ అథారిటీ బెంగుళూరులో నిర్వహించిన హాకీపోటీల్లో కూడా పాల్గొని మంచి ప్రతిభ చూపాడు. (నవా)

ప్రకాశంజిల్లా తె. దే. పార్టీ మండలాధ్యక్షులు

ప్రకాశం జిల్లా

ఒంగోలు, డిసెంబరు 19: ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ మండలాధ్యక్షుల కాదితాను ఈదిగువన ప్రచురిస్తున్నాము.

శ్రీ చాగంటి కొండయ్య: జరుగుమల్లి మండలం, శ్రీ పరకమూరి అలయ్య: వలేటివారిపాలెం మండలం, శ్రీ గొల్లి వెంకనాయుడు: పామూరు మండలం, శ్రీ బోయపాటి సుబ్బారావు: వెదవెల్లో పల్లి మండలం, శ్రీ కె.సి. కొండయ్య: గుండ్లూరు మండలం, శ్రీ బంధాడు సుబ్బారావు: ఒంగోలు టౌన్, శ్రీ నాయి వెంకటేశ్వర్లు: ఒంగోలు రూరల్ మండలం, శ్రీ మాదాల చింగయ్య: కందుకూరు రూరల్ మండలం. శ్రీ ఉన్నం నవ కృష్ణ: కందుకూరి సుబ్బిబల్; శ్రీ కె. విజయకుమార్: లింగసముద్రం మండలం, శ్రీ గంగవరపు పేరయ్య: చీరాల మండలం, శ్రీ గునిపినేని వెంకటేశ్వరరావు: సింగరాయకొండ మండలం, శ్రీ కంటు చెంచయ్య: కొండేపి మండలం, శ్రీ దాసర కోటయ్య: ఉలవపాడు మండలం, శ్రీ బంగారి చంద్రమౌళి: కొత్తపట్నం మండలం, శ్రీ శింగం చెన్నప్ప నాయుడు: సంతనూతలపాడు మండలం, శ్రీ కుమ్మరపల్లి ప్రసాదరావు: దర్శి మండలం. శ్రీ శృంగవరపు సుబ్బారావు: కారంచేడు మండలం, శ్రీ మేళ్ళ పుక్కయ్య: యద్దనపూడి మండలం, శ్రీ మన్నే మధుసూదనరావు: కొరిసిపాడు మండలం, శ్రీ దాసిన రామసుబ్బారావు: జె.పంగులూరు మండలం, శ్రీ లోట్ల గుంట నారాయణ: బల్లికురవ మండలం, శ్రీ పారేటి రాఘవయ్య: చినగంజాం మండలం, శ్రీ మాదిగాని గురునాథం: చీరాల మండలం. శ్రీ పట్టా వెంకటేశ్వరులు: మార్టూరు మండలం. శ్రీ యాదా అంజిరెడ్డి: అద్దంకి మండలం, శ్రీ మారెళ్ళ వెంకటశేషయ్య: దాగులుప్పాడు మండలం, శ్రీ మండవ హరి ప్రసాదరావు: మద్దిపాడు మండలం. శ్రీ కూరపాటి సుబ్బారావు: టంగుటూరు మండలం. శ్రీ ఇనమకంటి వెంకటరెడ్డి రాజ్యూరు మండలం, శ్రీ బొమ్మినేని కోటేశ్వరరావు: సంతమాగులూరు మండలం, శ్రీ అర్. రామకోటేశ్వరరావు: పరుచూరు మండలం. శ్రీ కర్రి అయ్యవార్లు: ఇంకొల్లు మండలం. శ్రీ పాటి బండ్ల నరసింహారావు: చేబపాలెం మండలం. శ్రీ మాగులూరి సుబ్రహ్మణ్యం: రాచర్ల మండలం. శ్రీ చెన్నా చిన్న వెంకటరెడ్డి: తిప్లపాడు మండలం, శ్రీ దొడ్డా వెంకట సుబ్బారెడ్డి: పెదగంజాం మండలం శ్రీ సంగిశెట్టి మునయ్య: పంగులూరు మండలం, శ్రీ గొట్టిపాటి చెంచు రమణయ్య: బల్లికురవ మండలం, శ్రీ దగ్గుల వెంకటరెడ్డి: దొనకొండ మండలం. శ్రీ చిన్నంటి జయప్రకాష్: త్రిపురాంతకం మండలం. శ్రీ అమ్మిరెడ్డి పిచ్చిరెడ్డి: పోర్నాల మండలం, శ్రీ గొట్టం వెంకటసుబ్బారెడ్డి: పెద అర్దవీడు మండలం, శ్రీ బ్రోణాదుల రామయ్య: పుల్లలచెరువు మండలం. శ్రీ సాయిబ్ నేని ఈశ్వరనాయుడు: యర్రగొండ పాలెం మండలం. శ్రీ చెర్లే శ్రీరాములు రెడ్డి: అర్దవీడు మండలం. శ్రీ ఎస్.ఎ. రహమాన్: కంభం మండలం. శ్రీ భూగరం బాలయ్య: కొమరోలు మండలం, శ్రీ మద్దల వెంకట రెడ్డి: దెప్పవారి పేట మండలం, శ్రీ సూరే కాశయ్య: గిద్దలూరు మండలం, శ్రీ ఏడవ సహదేవరెడ్డి: మార్కాపురం రూరల్ మండలం. శ్రీ చిర్లంచెర్ల చెంచయ్య: మార్కాపురం మున్సిపాలిటీ.

నెల్లూరు కళాభారతి ఆధ్వర్యంలో ఈ 13న జరిగిన కళాకృష్ణ (హైదరాబాద్) ఆంధ్ర నాట్య ప్రదర్శన

మొగలూరులో జూనియర్ కళాశాలకై వినతి

నరసాపురం, డిశంబరు 19 : మొగల్తూరు మండలం వడ్లమెట్ట సమావేశం మండల అధ్యక్షుడు శ్రీ అంబె దుర్గారావు అధ్యక్షతన జరిగింది. 1988-89 బడ్జెట్‌లో డి 4లక్షం 77వేం మిగులతో ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈసమావేశంలో శ్రీయుతులు కుజజగరావు, కుమ్మర పుడుగుపాలెం సర్పంచ్ తుంబె రాఘవరావు, కాశీపట్నం సర్పంచ్ వి. మహాలక్ష్మీరావు మోడి సర్పంచ్ దాసరి ప్రసాదరావు తదితరులు ప్రసంగించారు.

మొగల్తూరులో జూనియర్ కళాశాల స్థాపనకు కృషి చేయాలని శ్రీ మేళం సూర్యనారాయణ విజ్ఞప్తిచేశారు.

కౌన్సిలర్ మృతికి సంతాపం

నరసాపురం మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి పట్టా విజయకుమార్ మృతికి పట్టణ తె. దే. అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు. తెలుగుయువత అధ్యక్షులు శ్రీ కొల్లు బాబూరావు ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపారు. (నవా)

శ్రీకాకుళం జిల్లాలో బడుగువర్గాల దుస్థితి

శ్రీకాకుళం, డిసెంబరు 19 : కడవు కాటకాలతో కటకటలాడుతున్న కూలీలకు యింతవరకు తిండిగింజలు జిల్లాలో సరఫరా చేయనందుకు బంధీగా పల్లాల వాసి ఆవేదన చెందుతున్నాడు.

జిల్లాలోని మండల కేంద్రాలలో ఆహార ధాన్యాలు లేనట్లు తెలుస్తున్నది. జిల్లా కేంద్ర గిడ్డంగి కూడా ఖాళీగా ఉన్నట్లు తెలుపుతున్నారు.

పాత నిలువలు పూర్తిగా అయిపోయినాయని కొత్త ధాన్యం నిలువలు యింకా గోదాములకు చేరలేదని తెలుస్తున్నది.

ఈ నెలలో ఇంతవరకు చాల మండలాలలో ఆసువద్ద కార్డుల వారికి చౌక ధాన్యం అందచేయడం జరుగలేదు. కిలో ధాన్యం నాలుగు రూపాయలకు కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

రాగి - అంబలి కూడా బడుగు వర్గాలకు కష్టతరంగా తయారైపోవున్నది.

ప్రకాశంజిల్లా కొరిశపాడు మండలంలోని పిచ్చికలగుడిపాడు గ్రామంలో తెల్లదోమవల్ల పాడైన ప్రత్తివందను ఈ 18న కేంద్రమంత్రి పరిశీలిస్తున్న దృశ్యం

మొగల్తూరులో జూనియర్ మధిరలో కార్మిక పరిషత్

మధిర, డిశంబరు 19 మధిరమండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన, మధిర బస్ డిపోకార్మికులు టి. యస్. టి. యు. సి. కార్మికపరిషత్‌ను యిటీవల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మధిర రాంటి డియేటర్‌వద్ద కార్మికపరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించారు కార్మికపరిషత్ కార్యదర్శిగా శ్రీ సంబారి రామారావు, రాష్ట్ర వర్కింగ్ కమిటీ యూనియన్ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి హనుమంతరావు, కార్మికపరిషత్ నాయకులు శ్రీ కె. బి. యస్. నారాయణ, శ్రీ అర్వపల్లి సైదులు మండల టి.యస్.టి.యు.సి అధ్యక్షుడు శ్రీ వాసిరెడ్డి శివలింగప్రసాద్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి ముందు ప్రజాపైద్యశాల నుంచి కారాటి డిపోవరకూ ఊరేగింపు జరిపారు. (నవా)

శ్రీకాకుళం జిల్లాలో బడుగువర్గాల దుస్థితి

ఇచ్ఛాపురం, డిసెంబరు 19 : కడవు కాటకాలతో కటకటలాడుతున్న కూలీలకు యింతవరకు తిండిగింజలు జిల్లాలో సరఫరా చేయనందుకు బంధీగా పల్లాల వాసి ఆవేదన చెందుతున్నాడు.

జిల్లాలోని మండల కేంద్రాలలో ఆహార ధాన్యాలు లేనట్లు తెలుస్తున్నది. జిల్లా కేంద్ర గిడ్డంగి కూడా ఖాళీగా ఉన్నట్లు తెలుపుతున్నారు.

పాత నిలువలు పూర్తిగా అయిపోయినాయని కొత్త ధాన్యం నిలువలు యింకా గోదాములకు చేరలేదని తెలుస్తున్నది.

ఈ నెలలో ఇంతవరకు చాల మండలాలలో ఆసువద్ద కార్డుల వారికి చౌక ధాన్యం అందచేయడం జరుగలేదు. కిలో ధాన్యం నాలుగు రూపాయలకు కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

రాగి - అంబలి కూడా బడుగు వర్గాలకు కష్టతరంగా తయారైపోవున్నది.

అంధ్రప్రదేశ్ స్టేట్ ఎసెన్షియల్ కమాడిటీస్ కార్పొరేషన్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్, 6-3-655/1/A, సివిల్ సప్లైస్ భవన్, సోమాజిగూడ, హైద్రాబాద్-500482.

టెండరు నోటీసు

విషయం : పామోలిన్ ఆయిల్ విల్వ చేయుటకుగాను 200/210 లీటర్ల కెపాసిటీగల (ఒకసారి ఉపయోగించిన) టిన్ డ్రమ్స్ సరఫరా చేయుటకు సంబంధించి.

పామోలిన్ నూనెను విల్వ చేయుటకు గాను ఒకసారి ఉపయోగించిన 200/210 లీటర్ల కెపాసిటీ గల డ్రమ్స్ సరఫరా చేయుటకు పేరు పొందిన సంస్థల నుండి సీలుచేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. వివరాలు డ్రమ్స్ సుమారు 10.000 స్పెసిఫికేషన్లకనుగుణంగా టెండరు షెడ్యూలులో పొందవచ్చును. టెండరు షెడ్యూలుకు గాను ఒక్కొక్క దానికి రూ 25/- వంతున చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూల్ తేది 18.12.87 నుండి 28.12.87 వరకు అన్ని పనిదినాలలో కార్యాలయపు వేళలలో అమ్మబడును. టెండరు షెడ్యూల్ పొందుటకు గాను మేనేజింగ్ డైరెక్టర్ ESCOM, హైదరాబాద్, సేల్స్ ఎస్. డి. ఐ. రెడీపాల్స్ వద్ద చెల్లించబడిన పొంది బాలు వచ్చవలెను. టెండరు షెడ్యూల్ అమ్మకమునకు అంతి తేది 28.12.87.

టెండర్లు తేది. 28-12-87 మ॥ 12-00 గంటవరకు ఈ క్రింది సంస్థకు చెందిన కార్యాలయంలో అందుకోబడును. మరియు అదే రోజు మ॥ 3 గంటకు తెరవబడును.

మేనేజింగ్ డైరెక్టర్

తెలుగు సమాచారం : Ro. No. 61-20/Adl/C2/87

Printed and Published for Nageswara rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada.520 003. Vijayawada Acting Editor : S. Venkateswara Rao, Chief Editor : S. Radhakrishna. Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, శ్రీహరికోట-524124

టెండరు నోటీసు నెం. CED/CNE/P8737058/87-88

ఈ దిగువ పనికి తగిన అర్హతగలిగిన సి.పి.డబ్ల్యు.డి. ఎయింగ్, రైల్వేస్ మరియు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. లకు చెందిన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు : సూళూరుపేట వద్ద ఆపరపు జౌసింగ్ కాలనీ కొరకు కేశవరెడ్డి పాలెంనందు వెలువరి మురుగునీటి పారుదల ఏర్పాట్లు-రెండవ దశ.

పార్టు I : సీవేజ్ కలెక్షన్ పైప్ మరియు పంపుహౌస్.

పార్టు II : సీవేజ్ పంపుసెట్లు సరఫరా చేసి బిగించుట.

సుమారు విలువ : రు. 3.84 లక్షలు.

పనిపూర్తికి కాంపరిమితి : ఆరు మాసాలు.

నిబంధనలు, టెండరుడాకుమెంట్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 వారి ఆఫీసు నుండి ఏ పనిదినమునందైనను ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 1 గంటలోపల తేది 14-12-87నుండి 29-12-87వరకు రు.115/- మరియు సేల్స్‌టాక్సు 4.5% వంతున చెల్లించి, తగిన తరగతులలో గుర్తింపబడిన కంట్రాక్టర్లుగా తగిన రుజువులు చూపులు చేసుకొని పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు పోస్టుద్వారా పంపమని కోరే అభ్యర్థనలతో వాటి అరీదు మనిఆర్డరుద్వారా లేదా డిమాండు డ్రాఫ్టుద్వారా అకౌంట్సు, ఆఫీసర్-II సి యి డి, శ్రీహరికోట వారి పేర చెల్లించాలి. పోస్టల్ ఖర్చులు అదనం. ఆలస్యము వలన / నష్టమునకు డిపార్టుమెంటు బాధ్యత వహించదు. టెండర్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, శ్రీహరికోట వారికి 31-12-87 సా. 3 గంటలోగా దాఖలు చేయకూడవలెను. సదరు టెండర్లు అదేరోజు సా. 3 గంటల తర్వాత హాజరైన టెండరర్ల సమక్షంలో తెరవబడును. రావలసిన రు 9600/-లను టెండరు డాకుమెంట్లలో తెలిపిన విధంగా టెండరుతో జతపర్చాలి. లేనియెడల టెండర్లు నిరాకరించబడును.

టెండరు పూర్తిగానిగాని లేదా పాక్షికంగానిగాని కోట్ చేయుటకు టెండరర్లకు అవకాశం గలదు. ఏ కారణమూ చూపకుండా ఏ టెండరు నైనను లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు డిపార్టుమెంటు రిజర్వుచేసుకుని ఉన్నది.

davp. 643 (296)78

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనిత్యావసరవస్తువుల సంస్థ ల.

అనంతపురం, అనంతపురం జిల్లా

నెం. 260/87 తేది 15-12-87

టెండరు నోటీసు

ఆహార ధాన్యములను (బియ్యము, గోధుమలు మరియు చెక్కర) ప్రజాపంపిణీ విధానము క్రింద సరఫరా జరపవలసిన వస్తువులను 1989-89 సంవత్సరములో అనగా 1-4-88వ తారీకు నుండి 31-3-1989 వరకు రవాణాచేయుటకు ఈక్రింది కవరవలిన రెండు రకాలలో సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

మొదటి దశ :

అనంతపురం జిల్లా "తిమ్మచెర్ల" (గుంతకల్లువద్ద) మరియు బంగారం (అనంతపురం దగ్గర) నూర్ అహార సంస్థవారి గిడ్డంగుల నుండి క్రింద కనబరచిన మండల స్టాకిస్టు కేంద్రములకు 1) అనంతపురం 2) తాడిపత్రి 3) ఉరవకొండ 4) బుక్కరాయ సముద్రం 5) రాప్తాడు 6) చెన్నెకొత్తపల్లి 7) కళ్యాణదుర్గం 8) రాయదుర్గం 9) పెనుకొండ 10) గుంతకల్లు 11) బుక్కపట్నం 12) గుంటపల్లి 13) మడకశిర 14) కదిరి 15) ముదిగుబ్బ 16) పుట్టపర్తి దేవర చెర్వు 17) పుట్టపర్తి

రెండవ దశ :

ఆహార ధాన్యములను (బియ్యము, గోధుమలు, మరియు చెక్కర) తగిన కనబరచిన విధముగా సరఫరాచేయుటకుగాను సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1) రాయదుర్గం మండలం స్టాకు పాయింటు	రాయదుర్గం మండల స్టాకు పాయింటు నుండి రాయదుర్గం, డి. హీరేహాల, గుమ్మగట్ట, బొమ్మనహాళ్లు, మరియు కణేకల్లు మండలములోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, గోధుమలు మరియు చెక్కెర సరఫరా చేయుటకు.
2) బుక్కపట్నం మండలం స్టాకు పాయింటు	బుక్కపట్నం మండల స్టాకుపాయింటు నుండి బుక్కపట్నం, పట్రపల్లి, క్రొత్తచెరువు మండలములోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, మరియు చెక్కెర సరఫరా చేయుటకు
3) మడకశిర మండలం స్టాకు పాయింటు	మడకశిర మండల స్టాకు పాయింటు నుండి మడకశిర, రోళ్ళ, అగలి, గుడిబండ మరియు అమరాపురం మండలంలోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, గోధుమలు మరియు చెక్కెర సరఫరా చేయుటకు
4) ముదిగుబ్బ మండలము స్టాకు పాయింటు	ముదిగుబ్బ మండల స్టాకు పాయింటు నుండి ముదిగుబ్బ మరియు నల్లమడ మండలములోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, గోధుమలు మరియు చెక్కెర సరఫరా చేయుట
5) నల్లచెర్వు మండలం స్టాకు పాయింటు	నల్లచెర్వు మండల స్టాకు పాయింటు నుండి నల్లచెర్వు మరియు కనకల్లు మండలములోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, గోధుమలు మరియు చెక్కెర సరఫరా చేయుటకు
6) పెనుగొండ మండలం స్టాకు పాయింటు	పెనుగొండ మండలము స్టాకుపాయింటునుండి పెనుగొండ, గోరంట్ల, రొద్దం మరియు సోమందేపల్లి మండలములోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, గోధుమలు మరియు చెక్కెర సరఫరా చేయుటకు
7) హిందూపురం మండలం స్టాకు పాయింటు	హిందూపురం మండల స్టాకుపాయింటు నుండి హిందూపురం, పరిగి, చిలమత్తూరు మరియు లేపాక్షి మండలములోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, గోధుమలు మరియు చెక్కెర సరఫరా చేయుటకు
8) కదిరి మండలం స్టాకు పాయింటు	కదిరి మండల స్టాకు పాయింటు నుండి కదిరి, తలుపుల, గాండ్లపెంట మరియు నంబులపూలకుంట మండలములోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, గోధుమలు మరియు చెక్కెర సరఫరా చేయుటకు
9) ఓబుళదేవర చెరువు స్టాకు పాయింటు	ఓబుళదేవరచెర్వు మండల స్టాకుపాయింటు నుండి ఓబుళదేవరచెర్వు మరియు అమ్మదగూడు మండలములోని యావత్తు చౌకధాన్యపు డిపోలకు బియ్యము, గోధుమలు మరియు చెక్కెర సరఫరా చేయుట

పై రెండు దశలకు రవాణా కాంట్రాక్టులు ప్రత్యేకముగా పరిగణింపబడును. అందువల్ల ప్రతి దశకు ప్రత్యేకముగా వేరు వేరు టెండర్లను వేయవలయును.

ప్రతి టెండరుతోపాటు మొదటి దశకు రు. 50.000/- యాభై వేల రూపాయలు మరియు రెండవ దశకు రు. 5.000/- (ఐదువేలు) ఇ.ఎం.డి సైన్ చెయిర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు ఏ.పి.యస్.ఇ.ఎస్.ఎస్. లిమిటెడ్, హైదరాబాదు వారి పేరతో హైదరాబాదులో చెల్లింపబడునట్లుగా రు. 20/- (ఇరవై రూపాయలు) చెల్లించి (డిమాండు డ్రాఫ్టు ద్వారా మాత్రమే) జిల్లా పౌరసరఫరా అధికారి మరియు సరఫరాశాఖ జిల్లా మేనేజరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ లిమిటెడ్ అనంతపురం కార్యాలయపు పనివేళలలో పొందవచ్చును. టెండరుపారము, బియ్యము చెక్కెరకు మరియు అగ్రిమెంటు పారములు 21-12-87 నుండి 30-12-87వ తేది సాయంత్రము 5 గంటల వరకు, 30-12-87వ తేది ప్రభుత్వ సెలవు దినముగా ఉన్నప్పటికిని అవ్వబడును.

నింపబడిన టెండర్లు వ్యక్తిగతముగా జిల్లా పౌరసరఫరా అధికారి మరియు సరఫరాశాఖ జిల్లా మేనేజరు ఎ.పి.యస్.ఇ.ఎస్.ఎస్ లిమిటెడ్ అనంతపురం వారి కార్యాలయములో 31-12-87 సాయంకాలము 3-00 గంటలలోపు దాఖలు చేసుకొనవచ్చును. ఒకవేళ 31-12-87 శుక్రవారము ప్రభుత్వ సెలవుదినమైతే తదుపరి కార్యాలయం పనిచేయు దినమున సాయంకాలము 3-00 గంటలవరకు దాఖలు చేసుకోవచ్చును.

టెండర్లు అనంతపురం జిల్లా పౌరసరఫరా అధికారి మరియు సరఫరాశాఖ జిల్లా మేనేజరు ఎ.పి.యస్., ఇ.ఎస్.ఎస్ లిమిటెడ్, జిల్లా సంయుక్త కలెక్టరుమరియు సరఫరాశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఏ.పి.యస్.ఇ.ఎస్.ఎస్ లిమిటెడ్ అనంతపురంవారి కార్యాలయంలో సాయంకాలము 5 గంటకు 31.12.87 జాయింట్ కలెక్టరు మరియు సరఫరాశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ లిమిటెడ్ (ఎ.పి.యస్.ఇ.ఎస్.ఎస్ లిమిటెడ్) అనంతపురం వారిచే తెరవబడును. ఒకవేళ 31-12-87 ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినయెడల తదుపరి పనిదినపు కార్యాలయం పనిచేయు దినమున సాయంకాలము 5-00 గంటలకు తెరవబడును.

గమనిక : వైస్‌చెర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు ఏ.పి.ఎస్.ఇ.ఎస్.ఎస్ లిమిటెడ్ హైదరాబాదువారు ఏ టెండరునైన లేక అన్ని టెండర్లను ఏ కారణము చూపకనే రద్దుచేయుటకు హక్కులు ప్రత్యేకించబడియున్నవి. వైస్‌చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు ఏ.పి.యస్.ఇ.ఎస్.ఎస్‌వారి నిర్ణయమే తుదినిర్ణయము. మరియు సదరు నిర్ణయములకు టెండరుదారులు బద్ధులు.

(సం) సి.బి.యస్. వెంకటరమణ

సంయుక్త కలెక్టరు మరియు సరఫరాశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, ఏ.పి.యస్.ఇ.ఎస్.ఎస్ లిమిటెడ్, అనంతపురము

డేవిస్‌కప్ ఫైనల్స్‌లో స్వీడన్‌కు 2-0 ఆధిక్యత

గాటన్‌బర్గ్ (స్వీడన్), డిసెంబర్ 19: ఇక్కడ శుక్రవారంనాడు జరిగిన డేవిస్ కప్ టెన్నిస్‌పోటీ ఫైనల్స్‌లో స్వీడన్‌కు చెందిన ప్రపంచ మూడవస్థానీయుడైనాడు మాట్స్ విలాండర్, రామనాథన్ ప్రథమ స్థానీయ అయినాడు రమేష్‌కృష్ణన్‌ను 6-4, 6-1, 6-3 స్కోరుతో ఓడించాడు. మాట్స్ విలాండర్ తాను ఇంతవరకు ఆడిన 37 సింగిల్స్ పోటీలలో 30 పోటీలలో విజయం సాధించాడు. క్లే కోర్టులో జరిగిన ఈ పోటీలో విలాండర్ అద్భుతంగా ఆడాడు. రమేష్‌కృష్ణన్ కూడా బాగా ఆడినప్పటికీ విలాండర్‌పై ఎటువంటి వత్తిడి కల్గించలేకపోయాడు.

మొదటి సెట్టును విలాండర్ 40 నిముషాలలోనే గెల్చుకున్నాడు.

ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్స్‌లో భారత్ దేశానికి విజయాన్ని సాధించి పెట్టిన రమేష్ కృష్ణన్ మూడవ గేమ్‌లో విలాండర్ సర్వీసును బ్రేక్ చేయగలిగాడు కాని విలాండర్ అద్భుతంగా ఆడి మూడవ సెట్‌ను కూడా గెల్చుకొని స్వీడన్‌కు 1-0 అధిక్యత సాధించి పెట్టాడు.

ఈ పోటీని 12 వేల 500 మంది ప్రేక్షకులు తిలకించారు.

విజయ్ అమృతరాజ్‌పై ఆండర్స్ జారిడ్ విజయం

శుక్రవారంనాడు జరిగిన మరొక సింగిల్స్ పోటీలో స్వీడన్‌కు చెందిన ఆండర్స్ జారిడ్ 6-3, 6-3, 6.1 స్కోరులో భారత్‌జట్టు కెప్టెన్ విజయ అమృతరాజ్‌ను ఓడించాడు.

ప్రపంచంలో 15వ స్థానీయుడైన జారిడ్, స్టీఫెన్ ఎడ్బర్గ్ గాయపడ్డంవల్ల ఈ సింగిల్స్ పోటీలో పాల్గొన్నాడు. జారిడ్ ఎంతో నైపుణ్యంతో ఆడి ఒకగంట 43 నిముషాలలో విజయాన్ని ఓడించాడు. విజయ్ అమృతరాజ్ గతంలో జారిడ్‌తో ఆడిన ఏడు సింగిల్స్ పోటీలలో కూడా పరాజయాన్ని చవిచూశాడు.

ఆండర్స్ జారిడ్ రెండుసార్లు విజయ్ అమృతరాజ్ సర్వీసును బ్రేక్ చేసి 38 నిముషాలలో 6-3 స్కోరుతో మొదటి సెట్‌ను గెల్చుకున్నాడు.

జారిడ్ అన్ని కోణాలనుండి షాట్లు కొట్టి రెండవ సెట్‌ను మూడవ సెట్‌ను కూడా గెల్చుకుని స్వీడన్‌కు 2.0 అధిక్యత సాధించిపెట్టాడు.

ముందుగా దీహించిన విధంగానే డేవిస్‌కప్ ఫైనల్స్‌లో స్వీడన్ విజయానికి చేదువలోవుంది.

116 పరుగులకు ఆంధ్ర ఆలౌట్

గుంటూరు, డిశంబరు 19 : ఇక్కడ పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆంధ్ర తమిళనాడు మధ్య ప్రారంభమైన దక్షిణ మండలం ఛార్మినార్ చాలెంజ్ రంజీ క్రికెట్ ట్రోఫీ పోటీలో ఆంధ్రజట్టు లంచ్‌సమయానికి అన్నివికెట్లుకోల్పోయి 116పరుగులు మాత్రమే చేయగలిగింది.

ముందుగా తమిళనాడు జట్టు నేటి ఉదయం టాస్ గెలిచి ఆంధ్రా జట్టును బ్యాటింగ్ చేయమని కోరింది.

ఆంధ్రా ఓపెనర్ ఆదినేపు తమిళనాడు మీడియం ఫాస్ట్ బవుల్ బి. అడున్ వేసిన 2వ బంతికి క్లీన్ బవుల్డ్ చేశాడు.

తర్వాత వచ్చిన ఎం. డి. రహ్మాన్ కూడా బి.అడున్ బవులింగ్‌ను ఎదుర్కొనలేక 5వ బంతికి వికెట్ కీపర్ గిరీషకి క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు.

అడున్ వేసిన తొలి ఓవర్‌లోనే 2 వికెట్లు తీసుకొన్నాడు.

ఆ తర్వాత ఆంధ్రా బ్యాట్స్‌మెన్‌లు తమిళనాడు బవుల్రను ఎదుర్కోలేక పోయారు.

ఒక్క కామరాజు మాత్రం 41 పరుగులు సాధించగలిగాడు.

అందులో 6 బౌండ్లు వున్నాయి.

ఆంధ్రాజట్టులోని ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లు జీరోకి అవుట్ అయ్యారు.

తమిళనాడులోని మీడియం పేస్ బవుల్డ్ బి.అడున్ విజృంభించి 4వికెట్లు పడగొట్టగా జట్టు నాయకుడు స్పిన్నర్ అయిన ఎస్. వాసుదేవన్ తన అద్భుత మయిన స్పిన్ బవులింగ్‌తో 4వికెట్లు తీసుకొన్నాడు.

కె.అమర్‌కుమార్ 2 వికెట్లు తీసుకొన్నాడు.

ఈ పోటీని హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీరాములు ప్రారంభించాడు.

అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ సి. జయరావు స్వాగతం పలికాడు.

తిరుపతి ప్రాంతంలో దొంగతనాలు

తిరుపతి డిసెంబరు 19 : ఇక్కడకు 20 కిలో మీటర్ల దూరంలోని తిరుపాడు గ్రామంలో అడుగుడు పాయుడు లైన దొంగలు ఒక ఇంటిలో దొంగతనం చేశారు. 20వేల నగదు దోచుకుపోయాడు.

తిరుపతిలో ఒక న్యాయవాది ఇంటిలో దొంగలు దొంగతనం చేశారు. రు. 30 వేల ఆస్తి దోచుకు పోయారు. దొంగతనం జరిగిన సమయంలో ఇంటిలో ఎవరూలేరు.

పాలకొల్లులో తెదే మండల కమిటీల ఎన్నికలు

పాలకొల్లు, డిశంబరు 19: ఇటీవల పాలకొల్లులో జరిగిన తెలుగుదేశం శిక్షణా శిబిరంలో జరిగిన మండల కార్యవర్గం ఎన్నికలలో క్రింద పేర్కొన్నవారు అధ్యక్షులుగా, కార్యదర్శులుగా ఎన్నిక అయ్యారు.

పాలకొల్లు టౌన్: శ్రీ పడాల పుల్లయ్య నాయుడు, శ్రీ నూరి సత్యనారాయణ: పెనుమంట్ర: శ్రీ కర్రి వీరవెంకట సత్యనారాయణరెడ్డి, శ్రీ కర్రి సత్యనారాయణరెడ్డి: వీరవాసరం: శ్రీ సూకరాజు యోగేశ్వరరావు, శ్రీ పేకా వెంకట సుబ్బారావు: యలమంచిలి: శ్రీ వాల్లూరి సత్యప్రసాద్, శ్రీ చుల్లాది భుజ్రపణ్యం పాలకోలేరు: శ్రీ కలిదిండి విజయవెంకట నరసింహరాజు, శ్రీ చిట్టిసూర్యనారాయణ పెరవలి: శ్రీ కడియాల సాయిబాబానాయుడు శ్రీ ముప్పర్లు నాగేశ్వరరావు, పాలకొల్లు రూరల్ : శ్రీ వేగేశ్న దుర్గరాజు, శ్రీ రెడ్డి సత్యనారాయణమూర్తి: మొగల్తూరు: శ్రీ మోహా వీర్రాజు, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు: పెనుగొండ : శ్రీ పల్లంశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీ పెరి చేటి బాబు రాజేంద్రప్రసాద్: కాళ్ళ : శ్రీ మొగళ్ళ సుబ్బారావు, శ్రీ పెన్మెత్స సత్యనారాయణ రాజు: గణపవరం : శ్రీ పంచ్చాల అశ్వధనారాయణరాజు, శ్రీ కర్రి సత్యనారాయణరెడ్డి: ఇరగవరం : శ్రీ ఎన్.వి. కొండరావు, శ్రీ సత్తి కొండ నాగేశ్వరరావు: ఉండి మండలం : శ్రీ చెన్నంపెట్టి రంగారావు, శ్రీ పంతెన కృష్ణంరాజు: తాడేపల్లిగూడెం రూరల్: శ్రీ పిచ్చికల వరాహ వెంకటలక్ష్మి నరసింహస్వామి, శ్రీ పరిపల్లి విశ్వనాథరాజు: ఆకివీడు : శ్రీ కాళ్ళ వీరారెడ్డి, శ్రీ ఇమిరిశెట్టి నరసింహరాజు: నరసాపురం రూరల్: శ్రీ దాగుపాటి సత్యనారాయణ, శ్రీ కండిపూడి కోటేశ్వరరావు.

ఇల్లందులో దోమల బెడద

ఇల్లందు, డిశంబరు19: పట్టణంలో దోమలెడద విపరీతంగావుంది. పుడుగు నీటిపాడుదల సౌకర్యం లేక దుర్వాసనతో పాటు దోమలు కూడా స్వేచ్ఛగా విహరిస్తూ ఉంటాయి.

ఇక్కడ ప్రజారోగ్య శాఖ అనేది ఒకటి ఉందా అని ప్రజలకి అనుమానం కలుగుతుంది.

ఈ దోమలబాధ నుండి, వాటిద్వారా సంక్రమించే వ్యాధులనుండి రక్షించాలని స్థానికులు మున్సిపల్ అధికారులకి విజ్ఞప్తి చేసుకుంటున్నారు. (ఫా)

బేనజీర్ వివాహం

కరాచీ, డిసెంబరు 19 : పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకురాలు బేనజీర్ భుట్టోకు సింధీలోని పెద్ద భూస్వామి కుమారుడు ఆసిఫ్ అలీ జర్దారీతో శుక్రవారంనాడు వైభవంగా వివాహం జరిగింది.

ఈ వివాహం సందర్భంగా కరాచీలోని కరాచీప్రాంతం పాకిస్తాన్ పార్టీ కార్యకర్తల సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా బాణసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వెల్లడించారు.

40 ఏళ్ళ పాకిస్తాన్ చరిత్రలో అపూర్వమైన ఈ రాజకీయ నాయకురాలి వివాహం గురించి ప్రతివారూ ముచ్చటించుకుంటున్నారు. 35 సంవత్సరాల బేనజీర్ తన రాజకీయజీవితాన్ని కుటుంబ బాధ్యతలతో ముడిపెడుతున్నారు. తన భర్త ఇంటిపేరు పెట్టుకోకుండా బేనజీర్ భుట్టో గానే పుండాలని ఆమె అభిలషిస్తున్నారు. ఆమెను రాజకీయ నాయకురాలిగానే ఆసిఫ్ కొనసాగిస్తారా అన్నది అందరికీ ఆంతుచిక్కని విషయం.

పెళ్ళితంతు నిర్వహించేసమయంలో ఆమె పట్టుతుదాడులు చుట్టూ కావలాగా వున్నారని ప్రత్యక్ష సాక్షుల కథనం.

భుట్టో స్వంత పట్టణమైన లర్కాన్ నుండి ప్రత్యేకంగా మున్సీంపురం గుడువను ఈ వివాహం జరిపించేందుకు పిలిపించినట్లు కుటుంబవర్గాలు తెలిపాయి.

వివాహానంతరం వారి ఇంటికి చెలువంపున్న పార్కులో బేగంప్రభుట్టో అతిథులకు విందుఏర్పాటు చేశారు 20 వేల మందికిపైగా ఈ విందుకు హాజరయారు.

ఈ వివాహ కార్యక్రమాన్ని తిలకించేందుకు పాకిస్తాన్ సర్కారు వారిని అనుమతించలేదు.

ఐక్యరాజ్యసమితి, డిశంబరు 19: శ్రీలంక విడిది వెళ్ళవలసిందిగా కోరినప్పుడే భారత శాంతి పరిరక్షక దళం లంకను విడిచి వెళ్తుందని శ్రీలంక ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి తెలియజేసింది.

హర్షవర్ధన్ టెలివిజన్స్ HOMETECH
నేడు టి.వి.లో
అమరి పబ్లిసిటీస్ గుడివాడ

హైదరాబాద్

ఉదయం :
7-30 ఉదయం ప్రసారాలు
8-15 ఢిల్లీ నుంచి ప్రసారం
9-00 హీమ్యాన్ అండ్ మాస్టర్ ఆఫ్ యూనివర్స్ : సీరియల్
9-30 రామాయణ్ : సీరియల్
10-15 బార్ ఫీ జైనా రాజీనా : (సీరియల్)
10-45 పం అప్నే పరాయే : (సీరియల్)
11-40 గజల్ రాత్రి క్విజ్

మధ్యాహ్నం :
12-30 హిందీ డబ్బింగ్ చిత్రం

సాయంత్రం :
4-00 క్రీడా ప్రపంచం
5-00 "యు జస్ట్ వెయిట్" : కార్టూన్ చిత్రం
5-15 ది వర్ల్డ్ ఆఫ్ సర్వైవల్
6-00 టెన్నిస్
7-30 వార్తలు
8-40 సమాచార్
9-00 గ్రేట్ ఎక్స్‌పెక్టేషన్స్- 6వ భాగం
9-30 ఇంగ్లీషు వార్తలు
9-50 ఫోకస్
10-20 భారతీయ నృత్య కార్యక్రమం
10-45 దానవగ, సాంప్రదాయక కళలు

మద్రాసు

ఉదయం :
7-30 ఢిల్లీ నుంచి రిలే
8-15 తమిళంలో నేటి ప్రసార వివరాలు
8-45 ఉంబరం ఒలిక్కదిర్
8-58 ఢిల్లీ ప్రసారాలు

మధ్యాహ్నం :
12-30 హిందీ డబ్బింగ్ చిత్రం
3-45 వర్ల్డ్ ఆఫ్ స్పోర్ట్స్

సాయంత్రం :
5-00 యు జస్ట్ వెయిట్
5-15 వర్ల్డ్ ఆఫ్ సర్వైవల్
5-45 తమిళ డబ్బింగ్ చిత్రం
7-00 తమిళంలో వార్తలు, క్లుప్తంగా
8-40 తమిళంలో వార్తలు
8-55 రేపటి ప్రసార విశేషాలు
8-58 జాతీయ కార్యక్రమాలు

మద్రాసులో 21న ఆంధ్ర మహిళా సభ స్వర్ణోత్సవాలు

చెకోస్లావేకియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి ఈ 17 రాజీనామా యిచ్చిన శ్రీ గుస్టవ్ హుసాక్.

మద్రాసు, డిసెంబరు 19: మద్రాసులోని ఆంధ్ర మహాసభ స్వర్ణోత్సవాలకు ఈ నెల 21న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ప్రారంభోత్సవం చేస్తారు.

చేపాక్‌లోని "కరై పవర్ అరంగం"లో జరిగే ఈ స్వర్ణోత్సవాలకు తమిళనాడు గవర్నర్ శ్రీ పి.సి. ఎల్. ఖురానా అధ్యక్షత వహిస్తారు.

ఈసందర్భంగా ఆంధ్రమహిళా సభకు సేవలు చేసిన పూర్వకార్యకర్తలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి సత్కరిస్తారు. వికలాంగులకు తమిళనాడు ఆర్థికమంత్రి శ్రీ వి.ఆర్. నెడుంజియన్ బహుమతులు అందచేస్తారు. ఫుడాల్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వి. రామస్వామి "సావనీర్" ఆవిష్కరిస్తారు.

ఆంధ్ర మహిళా సభను స్వర్గీయ శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ 1937లో స్థాపించారు. ప్రారంభంలో ఇది బాలికల పాఠశాలగా వుండేది. క్రమంగా మహిళా సంక్షేమ కార్యక్రమాలకు నిలయంగా అభివృద్ధి చెందింది. ఆంధ్ర మహిళా సభకు హైద్రాబాద్ తదితర ప్రాంతాలలో కాలేజులున్నాయి.

అడయార్‌లోని ఈ సంస్థ కాంప్లెక్స్‌లో "స్వర్ణోత్సవమందిరం" నిర్మించ తలపెట్టారు.

ఆకాశవాణి విజయవాడ

డిశంబరు 20వతేదీ కార్యక్రమాలు

ఉదయం :
6-10 భక్తి రంజని
7-00 సూక్తిసుధ
7-45 అమరవాణి
8-30 శ్రీమతి ఎం. విద్యుల్లత : గాత్రకచేరి
9-15 బొమ్మరిల్లు
10-10 రంగస్థలి

మధ్యాహ్నం :
2-10 శ్రీ పాకాయానాదయ్య : నాదస్వరం

సాయంత్రం :
5-30 శ్రీ వెలిశెట్టి కృష్ణారావు బృందం : దమయంతి
6-26 వర్షా సీజను
7-15 పంటసీమలు
7-45 పురాణ కాలక్షేపం

గొప్ప వ్యాపార అవకాశం

రిటైర్డ్ ఉద్యోగులకు, 5 సంవత్సరాలు అనుభవం కలిగివున్న సేల్స్ రిప్రజెంటేటివ్స్, పట్టభద్రులైన మహిళలు & మాజీ సైనికోద్యోగులకు...

ఈ వ్యాపారం అన్ని పట్టణాలు మరియు పెద్ద పంచాయతీ ప్రాంతాలలో మాత్రమే నిర్వహించాల్సి వుంటుంది.

ఇది కష్టమైన పనేమీకాదు. అత్యంత లాభదాయకరమైన వ్యాపారం మరియు దీనికి ఎటువంటి పరిజ్ఞానం అవసరం లేదు.

మీరు చేయవలసిందల్లా రు. 15,000/- పెట్టుబడితో [ఈ డిపాజిట్ తిరిగి చెల్లించబడుతుంది] ఒక వ్యాపార కేంద్రం ఏర్పాటు చేయడమే.

ఒక వారం లోపల దరఖాస్తు చేయండి.

పోస్టుబాక్స్ నెం. 795, విజయవాడ-520 010

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. మార్గశిరమాసం బ అమావాస్య ఆదివారం.

1987వ సం. డిసెంబరు 20 ఆదివారం బ:అమావాస్య రు. 11-55 జ్యేష్ఠ: సా. 4.23, వర్జ్యం : రా. 11.34 మొదలు 1.00 వరకు.

1987 వ సం. డిసెంబరు 21 : సోమవారం శు.పాడ్యమి రా. 8.41, మూల : ప: 1-57 వర్జ్యం : ప : 12.31 మొదలు 1-57 వరకు. రా: 10.30 మొదలు 11.56 వరకు

20-12-1987 ఆదివారం
శక సం.1909 మార్గశిర్షం- 29

దినఫలం

మేషం: జ్యోతిష రీత్యా గ్రహాలు శుభం చేకూరుతుంది. సదా గౌరవముంటుంది. ఎంత యస్నించినా అనుకొన్న వ్యవహారం అనుకూలంగాదు.

వృషభం: ఒకానొక వ్యవహారాన మనస్తాపం కలుగుతుంది. ప్రసిద్ధులతో కలహ జరుగవచ్చు. ఆదాయం ఉంటుంది గాని అంతకు అంతగా వ్యయం చేయవలసి రావచ్చు.

మిధునం: సదా మర్యాద ఉంటుంది నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. ఎంత యస్నించినా అనుకొన్న వ్యవహారం అనుకూలంగాదు.

కర్కాటకం: సదా గౌరవమున్నది వృత్తియందు అనుకూలమున్నది. వస్త్ర వాహనాలు అస్కారమున్నది. నుతన కొనుగోలుంటాయి, గమనించుకోవాలి. గ్రామాన ప్రసిద్ధి ఏర్పడుతుంది, మంచిదేగా !

సింహం: ఒకానొక వ్యవహారం మధ్య వస్త్రం మూలాన పరిష్కరింపబడును, సుఖాంతములుంటాయి. ప్రజారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. అప్పులు వసూలు చేసికోండి, అనుకూల దినం.

కన్య: సదాచారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. స్త్రీలయందు పెంపు కనిపిస్తుంది వ్యవహార రీత్యా అనుకూలం. కొంద రకు ప్రయాణం తప్పనిసరి అవుతుంది.

తుల: శుభ కార్యానుకూలం, రాజకీయం. మీకు విలువ అధికమవుతుంది. వృత్తియందు అనుకూలత చెప్పదగిన దినం.

వృశ్చికం: ఆదాయ మున్నది బంధువులు యిల్లు చేరగలరు, ఎంత యస్నించినా విశ్రాంతికి అవకాశమైన దినంగాదు. రాజకీయాలు లాభదాయకాలుగావు.

ధనుస్సు: ఇంట శుభం జరుగవచ్చు. ఆస్తి మీ త్రులు యింటికి రాగలరు, సుఖాంతములుంటాయి. విద్యార్థుల కొరకు, వారి అభివృద్ధికై చేపే యత్నాలు ఫలిస్తాయి.

మకరం: రాజకీయాలు లాభదాయకాలు గావు. గ్రామాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. సత్యసంధులనే పేరుతెచ్చికోగలరు, వృత్తియందు ప్రసిద్ధి ఏర్పడుతుంది.

కుంభం: సదా మర్యాదయున్నది ఆదాయమున్నది. వ్యాపార రీత్యా మేలున్నది. ప్రయాణం కొంద రకు లాభిస్తుంది.

మీనం: శుభ కార్యానుకూలం, రాజకీయంగా మేలు, అనుకూల మిత్ర సమాగమం, అప్పులు వసూలు కావటం ఆరోగ్యాభివృద్ధి.

— విద్వాన్ కొట్ట సత్యరంగయ్యశాస్త్రి



'శీనయ్య సేన' కార్యక్రమములు



శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి B.A.,B.L.

అవినీతి, నియంతృత్వం, కుటుంబ పరిపాలనపై పోరాటానికి ప్రజాస్వామ్య పరిరక్షణకు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (మాజీ రెవెన్యూ మంత్రి) తలపెట్టిన ప్రజాపుర్యమాన్ని బలపడుతూ రాష్ట్ర వ్యాప్తంగా "శీనయ్య సేన" వెలసింది. 'శీనయ్య సేనలు' స్వచ్ఛంద సేవా సంస్థలుగా రూపొంది యీ క్రింది కార్యక్రమాలు చేపట్టవలసిన విన్నపము.

1) శ్రీ ఎన్.టి. రామారావుగారు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు మరియు వారి కుటుంబీకులు అవినీతి పనులు బహిరంగపరచుట.
2) నియంతృత్వం, కుటుంబపరిపాలన సాగుతున్నతీరు వివరించుట.
3) గ్రామాలలో శ్రమదాన కార్యక్రమాలు చేపట్టుట.
4) రెండు రూపాయల కిలో బియ్యం పథకం పక్రమంగా అమలు జరుగునట్లు చూచుట.
5) నిత్యావసర వస్తువులు సంవిధీ పరిగా జరుగునట్లు చూచుట.
6) వృద్ధాప్య పింఛనులు, వ్యవసాయ కార్మికుల పింఛనులు, వితంతువుల పింఛనులకొరకు అర్హులకుండుట విజ్ఞప్తులు సమర్పించుట.
7) పేదలకు వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలు యిచ్చుటకు స్థానిక అధికారులకు విజ్ఞప్తులు సమర్పించుట.
8) హరిజన వాడలు, గిరిజన వాడలు, వెనుకబడిన తరగతుల వాడలు, సైనారిటీల కాలనీలు సందర్శించి వారి సమస్యలు తెలుసుకొని స్థానిక అధికారులకు విజ్ఞప్తులు సమర్పించుట.
9) కార్మిక కష్టజీవుల సమస్యలను గురించి స్థానిక అధికారులకు విజ్ఞప్తులు సమర్పించుట.
10) అభివృద్ధి కార్యక్రమాల అవసరాలను గురించి సంబంధిత అధికారులకు విజ్ఞప్తులు సమర్పించుట.
11) నిరుద్యోగులను, జిల్లా పరిశ్రమలశాఖ కార్యాలయానికి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయానికి, హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ల కార్యాలయంకు, సైనారిటీస్ కార్పొరేషన్ కార్యాలయానికి తీసుకెళ్ళి స్వయం పుపాది కల్పనకు ప్రయత్నించుట.
12) గ్రామాలలో బహిరంగసభలు పెట్టి ప్రజాస్వామ్య పరిరక్షణ అవసరాలను వివరించుట.
13) పేదలకు గృహనిర్మాణ పథకాలు పక్రమంగా అమలు జరుగునట్లు చూచుట.
14) ప్రకృతి వైపరీత్యాల బాధితులను ఆదుకోవడం.
15) మంచినీటి సమస్యల గురించి జిల్లా కలెక్టర్లను అర్థించి సమర్పణ.
16) మురికి వాడలను శుభ్రంగా వుంచడం.
17) అర్హులైన పేద విద్యార్థులను హాస్టళ్ళలోను, అనాథశరణాలయాలలోను చేర్పించి పాఠశాలలకు పంపడం.
18) అర్హులైన పేద విద్యార్థులకు స్కాలర్ షిప్పులు యిప్పించుటకు ప్రయత్నించడం.
19) దారిద్ర్య రేఖకు అడుగున వున్నవారికి న్యాయం చేకూర్చడానికి అధికారులకు విజ్ఞప్తుల సమర్పణ.
20) యువకులను ప్రోత్సహించి పరిశ్రమల స్థాపనకు ప్రయత్నం.

యువతీ, యువకులారా ! కదలిరండి !

మీ శీనయ్య ప్రజాపుర్యమాన్ని బలపరచి, యీ రాష్ట్రాన్ని నియంతల కుటుంబ, అవినీతి వ్యవహార నుండి కాపాడమని విజ్ఞప్తి చేస్తున్నాను.

మాదాసు గంగాధరం (Ex. M.L.C.)
శీనయ్యసేన నిరహాదాక్ష.